సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
ఆదివారం 20-4-2025
పేజీలు: 8

# ఉత్కంఠకు తెరపడింది



**విశాఖ సిటీ ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** జీవీఎంసీ మేయర్ అవిశ్వాస తీర్మానంపై గత కొన్ని రోజులుగా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. వైఎస్ఆర్‌సీపీకి కూటమికి మధ్య రసవత్తరంగా పోరు సాగింది. ఇరు పక్షాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. చివరికి కార్పోరేటర్లను దేశాలు దాటించారు. శనివారం ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానానికి కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించి కార్పోరేటర్లను కౌన్సెల్‌లోకి తెచ్చి విజయం సాధించింది. వైఎస్ఆర్‌సీపీ నేతలు ఎన్ని ఎత్తుగడలు వేసినప్పటికీ చివరికి ఓటమి అంగీకరించాల్సి వచ్చింది.

కూటమి అవిశ్వాసం నెగ్గడంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కలసి కట్టుగా పని చేసి కూటమి ఐక్యతను చాటుకున్నారు. అవిశ్వాస తీర్మానానికి 63 మంది కార్పోరేటర్లు, 11 మంది కో ఆప్షన్ సభ్యులు హాజరై కోరం సాధించారు. దీంతో అవిశ్వాసం సునాయాసంగా నెగ్గింది.

# అవిశ్వాసం తీర్మానానికి 74 సభ్యుల మద్దతు



## కలెక్టర్ హరేంధిర ప్రసాద్



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకటకుమారిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్, ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో నగర మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ నగర మేయర్ పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారని, ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మ ంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారన్నారు ,ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమైనదని , 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారన్నారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగా గానీ లేరన్నారు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదిండమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

# ప్రెసైడింగ్ ఆఫీసర్‌ని కలిసిన వైసీపీ నేతలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** 27 మంది సభ్యులకు విప్ జారీ చేసినట్టు విశాఖ జిల్లా కలెక్టర్, ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్. హరేంధిర ప్రసాద్‌కు వైసీపీ విప్ తైనాల విజయ్ కుమార్ తెలియజేశారు. వైసీపీ గుర్తుపై గెలిచి విప్ దిక్కరించినట్టు 27 మంది పేర్లకు సంబంధించిన విప్ కాపీని కలెక్టర్‌కు తైనాల అందజేశారు. అవిశ్వాసానికి ఎవరు అనుకూలంగా ఓటు వేశారు వ్యతిరేకంగా పోటీ వేశారో తమకు తెలియజేయాలని వైసీపీ నేతలు కోరారు.

# మేయర్ పీఠంపై పీలా



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయంగా కీలక మలుపు తిరిగింది. విశాఖ మేయర్ గొలగాని వెంకట హరి కుమారిపై ఎన్డీయే కూటమి సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది. ఈ తీర్మానానికి మేయర్ కు వ్యతిరేకంగా 74 మంది సభ్యులు అనుకూలంగా ఓటేయడంతో, పీఠం కూటమి చేతికి చేరిపోయింది. మేయర్ హోదా నుంచి వెంకట హరి కుమారి తప్పక తప్పే పరిస్థితి ఏర్పడింది. మేయర్ స్థానం టీడీపీ కైవసం చేసుకోవడం ఖాయమనే అంచనాలు బలపడుతున్నాయి. కాగా, కొత్త మేయర్ అభ్యర్థిగా పీలా శ్రీనివాసు పేరును పరిశీలిస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.



అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కూటమి మేయర్ అభ్యర్థి పీలా శ్రీనివాస్

## కూటమి పార్టీలతో
# ప్రజాస్వామ్యం ఖూనీ



- అడ్డదోవలో అవిశ్వాసంపై గెలిచి... నైతికంగా ఓడిపోయారు
- కూటమి కుట్రలపై మండిపడ్డ వైయస్ఆర్‌సీపీ నేతలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖపట్నం మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో కూటమి పార్టీలు అడ్డదోవలో గెలిచి, నైతికంగా మాత్రం ప్రజల ముందు ఓటమి పాలయ్యారని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నాబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, తైనాల విజయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర లు అవిశ్వాస తీర్మానం తరువాత విశాఖపట్నం సిటీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ అవిశ్వాస తీర్మానం సాక్షిగా కూటమి పార్టీల కుట్రలు, కుతంత్రాలు మరోసారి బయటపడ్డాయని అన్నారు. అధికార బలంతో వైయస్ఆర్‌సీపీ కార్పోరేటర్లను ప్రలోభాలకు గురిచేసి, బెదిరింపులతో భయపెట్టి తమకు అనుకూలంగా ఓటు వేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూని చేశారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. (తరువాయి 2వ పేజీలో)

# మేయర్ పదవి సంతృప్తినిచ్చింది



## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

మహా విశాఖ నగరపాలక సంస్థకు నాలుగు వసంతాలపాటు మేయర్‌గా పదవిని బాధ్యతతో నిర్వర్తించినందుకు, విశాఖ నగర ప్రజలకు సేవలను, సంక్షేమ పథకాలను అందించినందుకు, మౌలిక సదుపాయాలను కల్పించినందుకు చాలా సంతృప్తినిచ్చిందని , సహకరించిన విశాఖ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలును విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి కార్పొరేటర్ కు సమదృష్టితో మనస్ఫూర్తిగా నిధులు కేటాయిస్తూ విశాఖ అభివృద్ధికి కృషి చేశానని, ఈ 4 సంవత్సరాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించామని , కరోనా వ్యాప్తి సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపామన్నారు.ముఖ్యంగా అడివి వరం నుండి గోశాల రోడ్డు, జగదాంబ నుండి పూర్ణ మార్కెట్ పాత (తరువాయి 2వ పేజీలో)

## స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులకు జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు పంట



**సీతానగరం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** మండలంలోని జోగుంపేట గిరిజన రెసిడెన్షియల్ ప్రతిభ పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపల్ ధర్మారావు తెలిపారు. 98.4 మార్కులతో ఎస్.నందవర్ధన్ నిహాత్ కు 137వ ర్యాంక్, 93.15 మార్కులతో ఎస్.అఖిల్ కు 900వ ర్యాంక్, 84.84 మార్కులతో పి.జగదీశ్వర్ రావు కు 2864వ ర్యాంక్, 84.09 మార్కులతో కె. అభిరామ్ కు 3077వ ర్యాంక్ అలాగే 75.12 మార్కులతో ఏ.లోకేశ్వరరావుకు 6299వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. వీళ్ల ర్యాంకులు సాధించినందుకు ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు సర్వే



**గరుగుబిల్లి,ఏప్రిల్ 19,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేయడం జరుగుతుందని మండల పరిధిలోని కొత్తూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల సముదాయం సి ఆర్ పి బోను రామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లో శనివారం బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈసందర్భంగా సి ఆర్ పి రామకృష్ణ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు సూచనలు సలహాలు మేరకు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు ప్రస్తుతం గ్రామాల్లో సర్వే చేపట్టడం జరుగు తుందన్నారు. ప్రస్తుతం గ్రామాల వారీగా చేపడుతున్న సర్వేను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామాల వారీగా బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలు ప్రారంభం అయిన అనంతరం పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో అంగన్వాడి వర్కర్ చింతల అరుణకుమారి,తదితరులు పాల్గొ న్నారు.

## టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



**బలిచిపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాల మేరకు మండలంలోని అరసాడ గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంకి వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గుల్ల సింహాచలం నాయుడు గారి చేతుల మీద మండల టిడిపి క్లస్టర్ ఇన్చార్జి గుల్ల బాబ్జికి కార్డులు అందజేయడం. గ్రామంలోని నాయకులు కార్యకర్తలకు ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరిచర్ల చినము నాయుడు, అరసాడ నీటి సంఘ అధ్యక్షులు గుల్ల వెంకట సీతారామ నాయుడు( రఘు), ఎగువ చెరువు నీటి సంఘ ఆయకట్టు అధ్యక్షులు గుల్ల సింహాచలం నాయుడు, సీనియర్ నాయకులు కె సింహాచలం నాయుడు, వి జగదీశ్వరరావు, ఆర్ సత్యనారాయణ, జె అప్పారావు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కూటమి పార్టీలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ

### మేజిక్ ఫిగర్ కోసం దిగజారిపోయారు

### మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కేవలం కుట్రలు, కుతంత్రాలను నమ్ముకుని విశాఖ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కూటమి పార్టీలు నెలరోజులుగా అడ్డదారులు తొక్కాయి. కోరుకున్నట్టుగానే 74 మంది కార్పొరేటర్ల బలంతో ఈ మేయర్ పీఠాన్ని దక్కించుకున్నామని సంబర పడుతున్నారు. చావు బతుకుల మధ్య వారు మేజిక్ ఫిగర్‌ను చేరుకున్నారు. ఒక రకంగా చెప్పాలంటే చావుతప్పి కన్నులొట్ట పోయినట్టయింది. అన్ని ప్రయత్నాలు చేసినా 74 కే పరిమితం అయ్యారు. కూటమి పార్టీలు ఎన్ని ఒత్తిళ్లు చేసినా, బెదిరింపులు దాడులు చేసినా పార్టీకి అండగా నిలిచిన వైయస్సార్‌సీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. మహిళా కార్పొరేటర్లు చూపించిన తెగువకు ప్రత్యేకంగా అభినందిస్తున్నా. పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి రాబోయే రోజుల్లో సముచిత స్థానం ఉంటుంది. వైయస్సార్‌సీపీలోనే ఉన్న కార్పొరేటర్ల అంతు చూస్తామని ఇప్పటికీ బెదిరిస్తున్నారు. ఉత్తరాంధ్రకు అలాంటి సంస్కృతిని తీసుకురావొద్దని హెచ్చరిస్తున్నా. విశాఖ మేయర్ స్థానాన్ని దక్కించుకునేందుకు కూటమి పార్టీలు తొక్కిన అడ్డదారులు చూస్తే, 1995లో చంద్రబాబు వైస్రాయ్ హోటల్ ఉదంతాన్ని మించి దారుణంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యమని చెప్పే నాయకులు వైయస్ జగన్ అయితే.. తమకు అధికారం దక్కించుకోవడం కోసం విలువలు విశ్వసనీయతతో పనిలేదు.. అనుకూల మీడియా ఉంటే చాలు దేన్నయినా మార్చేయచ్చని నమ్మే నాయకుడు చంద్రబాబు. మేయర్ స్థానం జనరల్ రిజర్వు అయినా యాదవ కులానికి చెందిన ఒక బీసీ మహిళలకు నాడు వైయస్ జగన్ మేయర్‌గా అవకాశం కల్పిస్తే.. చంద్రబాబు మాత్రం కుట్రలు కుతంత్రాలకు తెరతీసి బీసీ మహిళలను పదవీచ్యుతురాలిని చేశాడు. గతంలో ఒకటో రెండో మున్సిపాలిటీల్లో టీడీపీ విజయం సాధిస్తే వాటిని కూడా కనుసైగతో గెలుచుకునే అవకాశం ఉన్నప్పటికీ ఎవర్నీ ప్రలోభపెట్టొద్దని ఎన్నికల ప్రక్రియను గౌరవించాలని వైయస్ జగన్ మాకు చెప్పారు. అలాంటిది కూటమి అధికారంలోకి వచ్చాక కేవలం 10 నెలల పదవి కోసం తొక్కని అడ్డదారులు లేవంటే, జగన్ పాలనకు చంద్రబాబు వైఖరికి తేడాను గమనించాలని ప్రజలను కోరుతున్నా. పదవి మీద తప్ప విశాఖ కార్పొరేషన్ మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. మూడున్నర నెలలుగా కమిషనర్‌ని నియమించలేని అసమర్థ ప్రభుత్వం ఇది.

### కూటమి నేతలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారు

### మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

గ్రేటర్ విశాఖ మేయర్ మీద పెట్టిన అవిశ్వాస తీర్మానం కోసం 74 మంది సభ్యులు అవసరమైతే అతికష్టం మీద ఆ ఫిగర్‌ను అందుకోగలిగారు. నిన్నమొన్నటి దాకా కూటమి పార్టీలు తమ వద్ద 80 నుంచి 85 మంది కార్పోరేటర్లు ఉన్నారంటూ చేసిన ప్రచారమంతా ఉత్తదేనని తేలిపోయింది. గత నెల 21న అవిశ్వాస తీర్మానం మీద లేఖ ఇచ్చినప్పుడే వారికి ఆ బలం లేదని అందరికీ తెలుసు. ఏదొరకంగా మా సభ్యులను ప్రలోభపెట్టి, బెదిరించి, భయపెట్టి లాక్కోవచ్చనే ఆలోచనతోనే అవిశ్వాసం కోసం లేఖ ఇచ్చారని అర్థమవుతుంది. ఇలా అడ్డదారిలో గెలిచిన కూటమి పార్టీ నాయకులు నిజం గెలిచింది, ధర్మం గెలిచింది, న్యాయం గెలిచింది అంటూ పచ్చి అబద్ధాలను వల్లేవేస్తున్నారు. సొంత సభ్యుల బలంలేకోపోయినా అడ్డదారిలో గెలిచి, న్యాయం, ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదం. వారు గెలిచింది కేవలం మేయర్ పీఠం మాత్రమే. విశాఖ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని వారు కోల్పోయారు. దాదాపు 27 మంది వైయస్సార్‌సీపీ కార్పొరేటర్లను సంతలో పశువులను కొన్నట్టు కొన్నారు. వ్యాపారాలను నాశనం చేస్తామని బెదిరించి కొంతమంది లాక్కున్నారు. మా కార్పొరేటర్లకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో క్యాంపులను పెడితే మున్నార్‌లో ఉన్న మా సభ్యుల హోటల్ మీద దాడి చేసి దళిత మహిళా కార్పొరేటర్‌ను కిడ్నాప్ చేయాలనే కుట్ర చేశారు. ఎంపీ సీఎం రమేష్ కి చెందిన హెలిక్యాప్టర్ ద్వారా మున్నార్ నుంచి కొచ్చిన్‌కి అక్కడ్నుంచి స్పెషల్ ఫ్లైట్‌లో తరలించాలని చూశారు. ఆమె రూమ్‌లో ఒంటరిగా ఉండగా రాత్రి 1.30 గంటల సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానికులు, కేరళ పోలీసులతో కలిసి వెళ్లి కిడ్నాప్ చేయాలని ప్రయత్నించారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన విద్యావంతురాలైన యాదవ సామాజికవర్గానికి చెందిన మహిళ అయిన గొలగాని హరివెంకట కుమారికి వైయస్ జగన్ మేయర్‌గా అవకాశం కల్పిస్తే, ఆమెను పదవి నుంచి తొలగించడానికి చంద్రబాబు చేయని దారుణాలు లేవు. విశాఖను కార్పొరేట్లకు దోచిపెట్టడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. మేయర్ పీఠం కూడా ఉంటే విశాఖలో చెత్తను కూడా అమ్ముకోవచ్చని నీచస్థితికి ఈ ప్రభుత్వం దిగజారిపోయింది. విప్‌ను ఉల్లంఘించిన కార్పోరేటర్లపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## మేయర్ పదవి సంతృప్తినిచ్చింది

పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లు, “బస్ బే” లు, జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి చేపట్టడం జరిగిందని. నేడు నాకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి కార్పొరేటర్ కు తెలుసని వారికి నిధులు కేటాయింపులో ఎటువంటి వివక్షతను చూపలేదని అలాగే నాలుగు సంవత్సరాల ఒక నెలపాటు మేయర్ క్యాంప్ కార్యాలయం నా సొంత భవనాన్ని వినియోగించుకున్నందున కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని , అలాగే విశాఖ నగరం మరో ఢిల్లీ కాకూడదని ఉద్దేశంతో విశాఖ నగరం కాలుష్యానికి గురికాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తూ ప్రతి సోమవారం తమ సొంత వాహనాన్ని వదిలి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కి రావడంతో పాటు జీవీఎంసీ ఉద్యోగులను కూడా వారి వాహనాలను వదిలి వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. జీవీఎంసీ మేయర్ గా తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును తిరిగి జీవీఎంసీకి అప్పజెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తూ,నగర ప్రజలకు ఎన్నో సేవలను అందించిన సంతృప్తిని ఆశ్వాదించే భాగ్యానికి నోచుకోకుండా , అన్ని వార్డుల్లో కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులను మేయర్ గా మంజూరు చేసిన నాకు నేడు మేయరు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తీరు ఎంతో కలచి వేసిందని, ఆవేదనకు లోనయ్యానని ఆమె విషాదాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నేను విశాఖ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు నాలుగు వసంతాల కాలంలో విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యమై నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశానని, దేశంలోనే విశాఖ నగరం గర్వించేలా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎన్నో ర్యాంకులు సాధించామని అందుకు ఇప్పటివరకు సహకరించిన నగర ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు పార్టీ పెద్దలకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వారికి, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వారికి,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ వారికి, కురసాల కన్నబాబు వారికి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, రిపోర్టర్లకు, కెమెరామెన్లకు, మరీ ముఖ్యంగా నా విశాఖ నగర ప్రజలుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ మేయర్ గా సెలవు తీసు కుంటున్నాని నగర మేయర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ‘పరీక్షలు- మార్కులే జీవితమా’: శ్రీనివాసరావు

**సీతానగరం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** మన్యం జిల్లా లో ఉన్న పార్వతీపురం, కొమరాడ, బలిజిపేట, సీతానగరం మండలాలకు సంబంధించి కేజీబీవీ ఇంచార్జ్ దేవానంద్ రెడ్డి . జిల్లా అదనపు ప్రాజెక్ట్ అధికారి రెడ్డి తేజస్వి రావు ఆదేశాల మేరకు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు మండలం లో జోగింపేట కేజీబీవీ పాఠశాల నందు”పరీక్షలు ఎమార్కులే జీవితమా “ అనే అంశంపై విద్యార్థుల్లో అవగాహన రాష్ట్ర పథక సంచాలకులు బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కల్పించడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చదవలేక కొందరు ఉద్యోగం రాలేదు అని కొందరు ఓడిపోయామని మరికొందరు ఇలా ఎన్నో కారణాలతో బ్రతుకు భారం అనుకుని తొందరపాటు నిర్ణయాలతో జీవితాన్ని అర్థంతరంగా ముగిస్తున్నారు అలా జరగకూడదనే ముఖ్య ఉద్దేశంతో వారిలో మనోధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, నింపడంతో పాటు వారిలో ఉన్న భయాన్ని, ఒత్తిడిని, వ్యాకులత, నిరాశ లను తగ్గించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థులు కి పరీక్షలు అనేవి వారి ఉన్నత స్థితికి తీసుకువెళ్లే మార్గాలగా భావించాలని జీవితంలో పరీక్షలు అనేవి మెట్లు వంటివి అని, మన మార్కులు మన ప్రతిభను పూర్తిగా ప్రభావితం చేయలేవని, తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన జీవితాంతం అవి మన విజయాలను నిర్దేశించలేవని. వివరించడం జరిగింది, ఎంతోమంది పరీక్షల్లో ఫెయిలైనప్పటికీ జీవితంలో ఉన్నత శిఖరాలు



చేరుకున్నారని వారి జీవితగాథలు కూడా వివరించడం జరిగింది, వీటితోపాటుగా పదవ తరగతి అనంతరం కెరియర్ గైడెన్స్ లో భాగంగా ఏ ఏ కోర్సులు ఉన్నాయి ఎటువంటి అవకాశాలు అంది పుచ్చుకోవచ్చు అనే అంశాలపై వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిసిడిఓ .మధు కిషోర్ . జోన్-1 పిఎంయు కో-ఆర్డినేటర్ డా.ఎమ్.ఎస్ కరియప్ప . సూచనలతో జిల్లా కెరియర్ గైడెన్స్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్స్ గౌరీశంకర్ . బి. రమేష్ . రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు ఈ సమావేశంలో జోగంపేట ప్రిన్సిపల్ జొన్నాడ సంధ్య తో పాటు మిగతా మూడు కేజీబీవీ ల సంబంధించి ప్రిన్సిపల్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పేలుడు పదార్థాలు లైసెన్స్ కలిగిన క్వారీలు తనిఖీ



రావికమతం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ : మండలంలో పేలుడు పదార్థాలు నిల్వచేసే లైసెన్స్ కలిగిన రెండు క్వారీలను శనివారం తాసిల్దార్ బి. వెంకటరమణ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తనిఖీలు చేపట్టారు. కొమిర గ్రామానికి చెందిన భూమి ఎంటర్ప్రైజెస్, గొంప గ్రామానికి చెందిన శ్రీజ మెటల్ క్వారీలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా లైసెన్స్ లో పేర్కొన్న స్థలంలోనే వ్యాపారం చేస్తున్నది లేనిది ఆరా తీశారు. అలాగే ప్రేలుడు పదార్థాలు నిల్వచేసే గది ఉరుములు మెరుపులు, పిడుగులు నుంచి రక్షణ ఉన్నది లేనిది గమనించారు. డితోనేటర్లు, జిలటిన్ స్టిక్స్ వేర్వేరుగా భద్రపరచినది లేనిది నిశితంగా పరిశీలించారు. రెండు క్వారీలు భద్రత నియమాలు పాటించేయయిని నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి ప్రేమలు జరపలేదని , క్వారీ నివాస ప్రాంతాలకు దూరంగా ఉందని తాసిల్దార్ విలేఖర్లకు తెలియజేశారు.

# ఏ ఎల్ పురంలో పోష్టికాహార అక్షోత్సవ కార్యక్రమం



గొలుగొండ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం గ్రామపంచా లో అంగన్వాడి కేంద్రంలో శనివారం ఏడవ పౌష్టికారా పక్షోత?సవ నిర్వహించారు 1000 రోజులు ప్రాముఖ్యతను గర్భిణీలకు బాలింతలకు వివరించారు గర్భవతిదశ నుండి రెండు సంవత్సరాలు వరకు బిడ్డ ఎదుగుదల పౌష్టికాహారం అవశ్య కతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్య శ్రీ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఈ వేస్ట్ తగ్గించేందుకు 18 ఏళ్ల క్రితమే బీజం వేసిన రావికమతం ఎండిఓ



రావికమతం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వేస్ట్ ను రీసైక్లింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ వేస్ట్ వలన భూగర్భ జలాలు విషతుల్యమవుతాయని ముందే గుర్తించిన ప్రస్తుత రావికమతం ఎండిఓ కే. వెంకన్న బాబు గుర్తు చేశారు. 2008లో నాతవరం పంచాయతీ విస్తరణ అధికారిగా పనిచేసిన కాలములో ఈ వేస్ట్ తగ్గించేందుకు తన శాఖలో బీజం వేశామన్నారు.. పంచాయతీ పరిధిలో వీధిలైట్లు కు ఫిల్మెంట్ స్థానంలో సి ఎఫ్ ఎల్ బల్బులు ఉపయోగించడం వలన విద్యుత్ ఆదాతో పాటు ఈ వేస్ట్ కూడా తగ్గుతుందని గుర్తించి పంచాయతీ పరిధిలో వీధిలైట్లకు సి ఎఫ్ ఎల్ బల్బులు అమర్చారు. నిరంతరంగా వెలుగుతున్న బల్బుల ఫిల్మెంట్ క్రమేపి వేడెక్కి ఫిల్మెంట్ రాలిపోయి బల్బు దీనివలన విద్యుత్ ఆదాతో పాటు బల్బుల వ్యర్థాలు కూడా తక్కువ అయ్యాయని గుర్తించి 2008లో తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో తన పేరు నమోదు చేసిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ వేస్ట్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలలో తూచా తప్పకుండా పాటించి కొత్త మార్గాలు అన్వేషించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

### పాయకరావుపేటలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర.



పాయకరావుపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్.పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ,దుర్గా కాలనీ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు రోడ్లు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు,గూటూరు శ్రీనివాసరావు, ఎంపీడీవో జయ ప్రకాశరావు,ఈఓపిఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు,పంచాయతీ కార్యదర్శి అప్పల శివరాం, ఎంపీటీసీ కశింకోట సత్యనారాయణ, వేములపూడి అప్పారావు, పల్లా ప్రసాద్,పల్లా విలియం కేరి,జూరెడ్డి ప్రసాద్,గంపల చినరా జు,ముంజులూరి దుర్గా ప్రసాద్,సురా సుబ్రహ్మణ్యం, ఎల్లపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**నాలుగు బాల్యవివాహాలు నిలుపుదల : సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ.**

నర్సీపట్నం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్బీ నర్సీపట్నం మండలంలో నాలుగు బాల్య వివాహాలను నిలుపుదల చేసినట్లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. బాల్య వివాహాల వలన జరిగే నష్టాలపై ఎన్నో అవగాహన. నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది బాల్యవివాహాలు జరిపిస్తున్నారని అన్నారు. బాల్యవివాహాలు చేసిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ముందస్తు సమాచారం మేరకుఐసీడీఎస్, శక్తి బృందాలు, మహిళా పోలీసులు సమన్వయంతో బాల్య వివాహాలను శనివారం నిలిపివేశారు. నర్సీపట్నం మండలం గురందొరపాలెంలో రెండు, చెట్టుపల్లిలో ఒకటి, నర్సీపట్నం అయ్యన్న కాలనీలో ఒకటి మొత్తం నాలుగు ఆడ పిల్లలకు 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చామని చెప్పారు. ప్రజలు గమనించి బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని హెచ్చరించారు.

# ఎక్స్పోజర్ విసిట్ లో క్షేత్రస్థాయిలో విద్యార్థులు



గొలుగొండ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ గొలుగొండ మండలంలోఎ. ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎక్స్పోజర్ విసిట్ లో భాగముగా ప్రాథమిక తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటన చెయ్యడం జరిగింది..ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆదేశాలు మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కేత్ర పర్యటన చేశారు .%ఎ.వీ% నాగ భూషణం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సమక్షంలో ప్రాథమిక విద్యార్థులు కేత్ర పర్యటన లో భాగముగా, ఎ. ఎల్.పురం లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను సందర్శించి అక్కడ ఉన్న ప్రతి విషయాన్ని పరిశీలించి విద్యార్థులు అవగాహన చేసుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల ప్రశ్నలు ఆ సంస్థ అధికారులు, స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు మరియు ప్రత్యేకముగా చూచుట ద్వారా అన్ని అంశాలును చక్కగా అవగాహన చేసుకున్నారు. విద్యార్థులు సంతోష పడి ఎన్నో తెలియని విషయాలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు %+%.వరలక్ష్మి, బి.రామ రాజు, టి.మాణిక్యం, ఎమ్. రామ మూర్తి, వరాహలమ్మ పాల్గొన్నారు మరియు విద్యార్థులు కు సూచనలు మరియు మార్గ దర్శకత్వం వహించి అన్ని విషయాలు లను చూపించినారు. ఈ ఫీల్డ్ట్రిప్ లో భాగముగా విద్యార్థులు అన్ని విషయాలు చూసి ఆనంద వ్యక్తంచేసి, నేర్చుకున్నారు..

# శ్రీ నూకాంబిక అమ్మవారి నెల పండగ చాటింపు.



అనకాపల్లి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి నెల పండగ చాటింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా అమ్మవారి సన్నిధిలో ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 26, 27 తేదీల్లో జరగబోవు నెల పండగ జాతర, నెల పండుగ ఆదివారం అమావాస్య సందర్భంగా పండగ చాటింపు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పీల నాగ శ్రీను (గొల్లబాబు), ఆలయ ఈవో వెంపల రాంబాబు, పండగ ప్రత్యేక అధికారి కే శోభారాణి,ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్ ,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి,ఎర్రవరపు లక్ష్మి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం అన్నదానం, ప్రతి రోజూ చలివేంద్రం.



అనకాపల్లి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: ప్రముఖ బంగారు వర్తకులు పీలా మోహన్ రావు తను భార్య పీలా దివ్య తేజ (లేట్) జ్ఞాపకార్థం మెయిన్ రోడ్ షాపు వద్ద శనివారం పేదలకు చీరలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బోడ్డేడ శ్రీనివాసరావు ప్రారంభించారు. గత 15 సంవత్సరాలుగా మెయిన్ రోడ్ షాపు వద్ద ప్రతి సోమవారం 200 మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతిరోజు 365 రోజులు చలివేంద్రాలు నిర్వహిస్తారని, గ్రామీణ, పట్టణ ప్రజలకు దాహం తీర్చేందుకు తన భార్య జ్ఞాపకార్థం ఈ సామాజిక సేవా కార్యక్రమం చేస్తున్నామని మోహన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి రవి, ఎస్ చిన్ని, ఎం శంకర్, కే అచ్చినాయుడు, నాగరాజు, ఎస్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడి భారీగా బెల్లం ఊట ధ్వంసం



రావికమతం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: గత కొంతకాలంగా నిర్మానుష ప్రాంతంలో రహస్యంగా నాటు సారా తయారు చేస్తున్న స్థావరాన్ని ఎట్టకేలకు మాడుగుల ఎక్సైజ్ సిబ్బంది శనివారం కనుగొన్నారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ ఏజెన్సీ గ్రామం జెడ్. జోగంపేట శివారులో రహస్యంగా నాటు సారా తయారు చేస్తున్నారు. ఈ సమాచారాన్ని స్పష్టమైన ఆధారాలతో తెలుసుకున్న మాడుగుల ఎక్సైజ్ సిఐ ఉపేంద్ర ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో ఒక్కసారిగా చుట్టుముట్టారు. దీంతో నాటు సారా తయారు చేస్తున్న ఒక వ్యక్తి దొరికిపోయారు. ఈ స్థావరంలో 40 కిలోల నల్లబెల్లం 10 కిలోల అమోనియా 104 లీటర్ల అమ్మకానికి సిద్ధంగా ఉన్న నాటుసారా, త యారికి ఉపయోగించే 2వేల 400 లీటర్ల బెల్లం పులుపును కనుగొన్నారు. బెల్లం పులుపు ను ధ్వంసం చేశారు. తయారీకి సంబంధించి మరో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.




## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర... స్వర్ణాంధ్ర కార్యక్రమం



బాడంగి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:

"స్వచ్ఛ ఆంధ్ర... స్వర్ణాంధ్ర 2047" కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం, బాడంగి జడ్పీహెచ్ పాఠశాల, మార్కెట్ ప్రాంగణం, గ్రామపంచాయతీ కేంద్రాలలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయ బృంద సభ్యులు, ఉపాధిహామీ వేతనదారులు, క్షేత్రస్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలలో అవగాహన పెంచే ఉద్దేశంతో ప్లెడ్జ్ మరియు మానవహారం నిర్వహించి బడింది అని ప్రత్యేక ఆకర్షణగా ఈ రోజు నుండి ఈ వేస్ట్ కలెక్షన్ పాయింట్లను మండల పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కేంద్రాల నిర్వహణను స్వయం సహాయ బృందాలను ఎస్ హెచ్ జిద్వారా చేపట్టనున్నారు అని పర్యావరణ పరిరక్షణలో ఈ కేంద్రాలు ప్రధాన పాత్ర పోషించనున్నాయి అన్నారు అదేవిధంగా, ఈకార్యక్రమంలో 3 ఆర్ భావనపై అవగాహన కల్పించారు వ్యర్థాలను తగ్గించే అలవాట్లు పాటించడం, ఒకే వస్తువును మరల మరల ఉపయోగించడం, పునరుపయోగయోగ్య వస్తువులను తిరిగి ఉపయోగించగల విధంగా మార్చడం ఈ మూడు సూత్రాలను ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో ఆచరణలో పెట్టాలన్న ఆయన పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ, శుభ్రత పై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం సఫలమవడంతో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తాసిల్దార్ సుధాకర్ గ్రామ సర్పంచ్ కండి రమేష్ మండల విద్యాశాఖ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు

## పాల్తేరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామసభ



బాడంగి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:

మండలంలోనిపాల్తేరు గ్రామంలోని శనివారంగ్రామసభ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఉడమల అప్పలనాయుడు , ఎంపీటీసీ రమేష్ నాయుడు గ, వీఏ చిన్నతల్లి , గ్రామ సెక్రటరీ భవాని హాజరయ్యారు. గ్రామ పెద్దల సమక్షంలోగ్రామసభను ప్రారంభించారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై. సత్యనారాయణ పీ ఎం డి ఎస్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఇది రైతులకు అందించే ప్రయోజనాలు, ప్రత్యేకతల గురించి వివరించారు. గ్రామసభ సందర్భంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించి పనివేదిక వద్ద అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా నవధాన్యాలు విత్తడం వల్ల వానప్రాములు అభివృద్ధి చెందుతాయని, భూమిలో కార్బన్ శాతం పెరిగి మట్టి ఉత్పాదకత మెరుగవుతుందని వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, రైతులు, వివోఏ కృష్ణవేణి, ఐసిఆర్‌పి ఎస్.టి. రామలక్ష్మి, ఎం. సుభద్ర తదితరులు పాల్గొన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది కూడా తమ హాజరుతో కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా చేశారు.

### పరిసరాలు పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత:



బొబ్బిలి, ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎస్ఎస్ఏ కార్యక్రమాలు లో భాగంగా శనివారం పాడైపోయిన పాత ఎలక్ట్రానిక్ వస్తువులు సేకరణ మరియు పరిసరాలు క్లీనింగ్ జరపడం అయినది. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రత పరిరక్షణ కింద తహసీల్దార్ ఎం. శ్రీను, ఎంపిడిఓ పి. రవికుమార్ ఆధ్వర్యంలో చీపుర్లతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.స్థానిక ఎంపీడీవో గారు ఎమ్మార్వో గారు ఈఓఆర్డి గారు ఎం సి ఓ గారు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

### కొట్యాడ జడ్పీ హై స్కూల్లో ఇంగ్లీష్ డే పోటీలు



లక్కవరపుకోట ఏప్రిల్) మండలములోని కొట్యాడ జడ్పీ హైస్కూల్లో ఏప్రిల్ 23 ఇంగ్లీష్ డే సందర్భంగా స్సందర్భంగా విద్యార్థులకి ఆధ్వర్యంలో ఇంగ్లీష్ క్విజ్ ఏస్సే రైటింగ్ పోటీలను ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీనివాసరావు ఆధ్వర్యములో నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన వారికీ డమైనది. ఏప్రిల్ 23 న ఇంగ్లీష్ డే నిర్వహించి బహుమజతులు ఇవ్వడం జరుగుతుంది. అని గుమ్మడి శ్రీనివాసరావు తెలిపారు ఏ పాటశాలలో లేని విదంగా విద్యార్థులు తేలికగా ఇంగ్లీష్ నేర్చుకునేందుకు గాను ప్రత్యేకంగా ఇంగ్లీష్ క్లబ్ నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు

## మట్టి నమూనాల తో అధిక దిగుబడులు సాధ్యం:



బొబ్బిలి ఏప్రిల్ 19: మేజర్ న్యూస్: నారాయణప్పావలస గ్రామంలో 2025 సంవత్సరానికి సంబంధించి మట్టి నమూనాల సేకరణ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి మండలం సంబంధించి 1442 మట్టి నమూనాలు టార్గెట్ ఇవ్వడం జరిగినది. దీనిలో భాగంగా ప్రతి రైతు సేవ కేంద్ర పరిధిలో గల గ్రామాలకు నిర్దేశిత టార్గెట్లో ఇస్తూ ప్రతి రైతు సేవా కేంద్ర పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ మట్టి నమూనాల సేకరణను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశిస్తూ ఏ విధంగా మట్టి నమూనాల సేకరించాలని శనివారం నారాయనప్పవలస గ్రామములో కొత్తకోట కృష్ణమూర్తి పొలములో చూపించడం జరిగినది. ఎకరా పొలంలో నాలుగు నుంచి ఐదు చోట్ల మట్టి సేకరించి వాటిని కలిపి వేసి నాలుగు సమభాగాలు చేసిన తర్వాత వాటి నుంచి ఈ రెండు సమభాగాలు తీసుకొని మెత్తగా పొడిచేసి గుడ్డ సంచిలో వాటిని ప్యాక్ చేసి సిబ్బందికి ఇవ్వాలని ఆదేశించడం జరిగినది. సేకరణ పూర్తయిన తర్వాత వీటిని జిల్లాస్థాయి భూసార పరీక్షా కేంద్రమునకు పంపించి రాబోయే తొలకరికి ముందుగా రైతులకు మట్టిన మూలాల ఫలితాలు అందజేసి భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని రైతులకు సూచిస్తున్నాం. అదేవిధంగా రైతులు కూడా ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని వారి వారి పొలములో భూసారాన్ని పరీక్షించుకొని ఎరువులు పై ఖర్చు తగ్గించుకోవాలని ప్రభుత్వం యొక్క ఆశయం దానికి తగ్గట్టుగా వ్యవసాయ శాఖ సిబ్బందిని కూడా రైతులను ప్రోత్సహించి మట్టి నమూనాల సేకరణ తొందరగా పూర్తి చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమములో రైతు మరియు కాసిందొర వలస గ్రామ వ్యవసాయ సహాయకురాలు గొర్రెల వరలక్ష్మి పాల్గొనడం జరిగినది.

## బంగార్రాజు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



పూసపాటిరేగ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహకారాన్ని అందిస్తామని మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. మండలంలోని పతివాడ పంచాయతీ శివారు గ్రామమైన కామునాయుడుపేటలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను బంగార్రాజు తెదేపా మండల నాయకులతో కలిసి శనివారం పరామర్శించారు. బంగారు రాజు తన సొంత సొమ్మును బాధిత కుటుంబాలకు అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. అగ్ని ప్రమాదంలో ఓ కుటుంబం వివాహానికని ఉంచిన 5 లక్షల రూపాయల సొమ్ము కాలిపోయాయి అని తెలుసుకున్న బంగారు రాజు ఆ కుటుంబానికి రూ. 20వేల నగదును అందించగా, మిగిలిన 5 కుటుంబాలకు రూ.3 వేల చొప్పున నగదు తో పాటు ఒక్కో కుటుంబానికి బియ్యం ప్యాకెట్లు, వంట పాత్రలు, వస్త్రాలను బంగారు రాజు బాధిత కుటుంబాలకు అందజేశారు. అంతకుముందు బాధ్యత కుటుంబాల నుంచి జరిగిన ప్రమాద ఘటనను అడిగి తెలుసుకున్న బంగారు రాజు ప్రభుత్వపరంగా అన్ని విధాల సహకారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటానని భారతీత కుటుంబాలకు హామీ ఇచ్చారు. గృహ నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు అయ్యేలా తను వంతు సహకారాన్ని అందించనున్నట్లు బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు శంకర్రావు,సర్పంచులు పైడి రాము,స్వామి నాయుడు, శ్రీనివాసరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రప్రదేశ్‌కు

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

### పూసపాటిరేగలో కాలం చెల్లిన ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించిన అధికారులు

పూసపాటిరేగ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ : కాలం చెల్లిన ఎలక్ట్రానిక్ వస్తువులు వలన ఆరోగ్యపరంగా ఎన్నో అనర్థాలు ఉన్నాయని వాటిని పంచాయతీలకు అప్పగిస్తే కొంతమేర సొమ్మును చెల్లించి వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ అధికారి సిబ్బంది, ఉపాధి హామీ వేతన దారులతో కలిసి పూసపాటిరేగలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ శనివారం పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యసాధనంగా కృషి చేస్తుందని అందుగ్గాను ఇప్పటినుంచే గ్రామాలను ఆహ్లాదకరంగా క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సత్యనారాయణ స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో స్పష్టం చేశారు. అంతకుముందు



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలంటూ ఉద్యోగ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయగా మానవహార కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోవింద, మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ రావు, మండల పరిషత్ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# బారువా బీచ్‌ను మినీ గోవాగా తీర్చిదిద్దుతాం

**-అంతర్జాతీయ స్థాయి పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



బారువా /సోంపేట ఏప్రిల్ 19: (మేజర్ న్యూస్ ):ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేట మండలంలోని బారువా బీచ్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. శనివారం ఉదయం బీచ్ ఉత్సవం (బీచ్ ఫెస్టివల్) సందర్భంగా ఆలివ్ రిడ్లీ తాబేళ్లను సముద్రంలోకి విడిచిపెట్టే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "బారువా బీచ్‌కు ఉన్న స్వచ్ఛమైన పరిసరాలు, మహేంద్ర తనయ కలిసే ప్రదేశం (బ్యాక్ వాటర్), లైట్ హౌస్, సముద్రంలో మునిగిన ఓడ, చదునుగా విశాలంగా ఉన్న తీరం వంటి సహజ వనరులతో దీనిని మినీ గోవా తరహాలో అభివృద్ధి చేయవచ్చు. సముద్రపు లోతు, తీరప్రాంతం సరళత పర్యాటక క్రీడలకు అనువుగా ఉన్నాయి. స్కూబా డైవింగ్, పారా మోటార్ ఫ్లయింగ్, వాటర్ స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలకు ఇది గొప్ప కేంద్రంగా మారుతుంది. తీరప్రాంత సౌందర్యం, మౌలిక సదుపాయాలపై నిపుణుల పరిశోధనలు జరుగుతున్నాయి. మత్స్యకారులకు తాబేళ్ల పరిరక్షణపై శిక్షణ ఇచ్చి, ప్రకృతి సమతుల్యత కాపాడే విధంగా వారిని భాగస్వాముల్ని చేస్తున్నాం" అని వివరించారు.ప్రజలు కోరినట్లుగా సముద్రతీర ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. "పర్యాటకాభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. స్కూబా డైవింగ్, లైఫ్ గార్డ్, గైడ్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని చెప్పారు.

# ప్రశ్నించే తత్వం రైతులకు ఉండాలి

**రైతుల అవగాహన సదస్సు లో దేశం నేత లోతుగెడ్డ.**





కొత్తూరు ఏప్రిల్ 19(మేజర్ న్యూస్) రైతు సమస్యలు పరిష్కారం కోసం ప్రశ్నించే తత్వం రైతులకు తప్పకుండా ఉండాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు, దేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు అన్నారు. స్థానిక రామాలయం ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సు లో ఈ విధంగా అన్నారు.సమాజంలో అన్ని వర్గాల్లో ఐక్యత ఉందని , రైతులలో మాత్రం ఐక్యత కొరవడిందని, అందువల్ల అభివృద్ధి లో వెనుకంజ లో ఉన్నారని ఆయన అన్నారు. కర్లెమ్మ రెవిన్యూ లో నిర్వహించిన భూముల సర్వేలో జరిగిన అవకతవకలు పైఅధికారులను నిలదీసి ప్రశ్నించే తత్వం రైతులలో లేకపోవడం వలన నేటికీ రెవిన్యూ అధికారులు పరిష్కారం చేయడానికి శ్రద్ధ చూపడం లేదని అన్నారు. కర్లెమ్మ రెవిన్యూ లో సుమారు 300 మందికి తీవ్ర అన్యాయం జరిగిన పరిష్కారం చేయడానికి రెవిన్యూ యంత్రాంగం ముందుకు రావడం లేదని అన్నారు.సమస్య సృష్టించిదానికి సొమ్ము, ఆ సమస్య పరిష్క రించడానికి డబ్బు కావాలని, అడుగుతున్నారని, భూసమస్యలు పరిష్కారం చేయాలని కోరడం రైతుల హక్కని, జరిగిన అవక తవకలు పై అధికారులు ని నిలదీసి ప్రశ్నించే తత్వం రైతుల్లో ఉంటే అన్యాయం జరిగి ఉండేది కాదని అన్నారు. ఇలా రైతుల అవగాహన సదస్సు లు తరచుగా నిర్వహించి తమ సమస్యలు సాధన కోసం కృషి చేయాలన్నారు.కర్లెమ్మ రెవిన్యూ లో మూడు వందల మంది రైతులకు సర్వే లో అన్యాయం జరిగిన నేటివరకు అధికారుల్లో స్పందన లేదన్నారు. ఐక్యమత్యం తో వివిరిగా రైతుల అవగాహన సదస్సు లు ఏర్పాటు చేస్తే సమస్యలు పరిష్కారం తో సహా అధికారుల సూచనలు మేరకు నూతన వ్యవసాయ పద్ధతులు తెలుసుకొని వాటిద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. రసాయన ఎరువులు తో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించినా అనర్ధాలు ఎక్కువగా వున్నాయని, అందువల్ల ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తే వాటిఉత్పత్తులు వినియోగం వలన, ఆరోగ్యం తోసహా మార్కెట్ గిరాకీ విపరీతంగా ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు యల్ లక్ష్మీనారాయణ నాయుడు, బోర శ్రీరాములు, పొగిరి అర్జున, పడాల వెంకట కృష్ణ, సచివాలయ వ్యవసాయ సిబ్బంది. కొత్తూరు, కర్లెమ్మ , రైతులు పాల్గొన్నారు.

# మరణాన్ని గెలిచిన మృత్యుంజయుడు జీసస్



రణస్థలం, ఏప్రిల్ 20,మేజర్ న్యూస్: రణస్థలం మండలం రామతీర్థం జంక్షన్ నుండి రన్ ఫర్ జీసస్ అనే శాంతి ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. ఏపీ మరియు తెలంగాణా రెండు రాష్ట్రాలలో క్రైస్తవ నాయకత్వం, ఫేమస్ ఆరాధన టీవీ పిలుపు మేరకు ఈరోజు చేపట్టిన రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీను లావేరు, రణస్థలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సీనియర్ పాస్టర్ రెవరెండ్. డా.జాన్ రత్నం, పాస్టర్ సుధాకర్, గౌరవ అధ్యక్షులు: పాస్టర్ సి.హెచ్. రూబేన్, ప్రెసిడెంట్ పాస్టర్ ఎం. తిమోతి, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. ఎం జక్కయ్య, ట్రెజరర్ పాస్టర్ వి.సురేష్, సెక్రటరీ పాస్టర్ ఎం. ఇశ్రాయేలు నిర్వహణలో అనేక మంది క్రైస్తవ సమాజం పాల్గొనగా ఈ రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ విజయవంతంగా జరిగింది.రణస్థలం మండలం జేఆర్ పురం సర్పంచ్ బవిరి రమణ మాస్టారు ఈ రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ని ప్రారంభించారు. లావేరు రణస్థలం మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ తిమోతి మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజున మూడవ దినము ఆదివారం నాడు మృత్యుంజయుడై జనుల మధ్య సంచరించి మహిమ శరీరంతో అందరూ చూస్తుండగా ఆరోహణమయ్యాడని ఈ శాంతి సందేశం ప్రజలకు అందించడానికి రన్ ఫర్ జీసస్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.




## రైతుల అభ్యంతరాల నివృత్తి కోసమే గ్రామ సభ



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ బలసలరేవు బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు భూసేకరణలో రైతులకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయాలని తహసీల్దార్ రాంబాబు తెలిపారు. ఆమదాలవలస మండలం ఇసుకలపేట గ్రామంలో శనివారం రెవిన్యూ గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో నాగావళి నది తీరంలో బ్రిడ్జి కోసం అప్రోచ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, దానికి అవసరమైన భూసేకరణ పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఈ భూ సేకరణకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహాలు, అభ్యంతరాలు ఉన్న ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక తహసిల్దార్ పి. శ్రీనివాసరావు, మండల సర్వే బొడ్డేపల్లి గోవిందరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పప్పల గోవిందరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఎస్. వాసుదేవరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షణ చేస్తూ, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు, మండల ఇంజనీర్ జ్యోతి పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్ ఆటల వలలో పడొద్దు



రణస్థలం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ :

రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో గ్రామస్థాయి చిన్నారుల రక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లివిశ్రాంత మండల విద్య శాఖ అధికారి పిన్నింటి సూర్య నారాయణ మాట్లాడుతూ బాల్యవివాహం నేరం మరియు యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దని, బెట్టింగ్ ఆటలకు ఆశపడి ప్రాణాలమీదికి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. పై విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు, వీరితో పాటు సెక్రటరీ చంద్రశేఖర్ , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , పంచాయతీ కార్యదర్శి , వి ఆర్ ఓ , మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కోసం

# అందరూ సహకరించాలి

**రణస్థలం శానిటేషన్ ప్రోగ్రామ్ లో పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్**

**పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడిన ఎమ్మెల్యే**



రణస్థలం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:

మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దానికోసమే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని.. అలాగే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛంద కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.. ప్రతి నెలా మూడో శనివారం ఒక నినాదంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు.రణస్థలం మండల కేంద్రంలో నిర్వహించిన శానిటేషన్ డే ప్రోగ్రాం లో ముఖ్య అతిథిగా హాజరై తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం 16వ నెంబర్ జాతీయ రహదారి పై మానవ హారం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత నినాదాలు, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో ముచ్చటించి వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి పి డి జి ఎం ఆనందరావు, పిసిని జగన్నాథం, దుమ్ము అశోక్, రౌతు శ్రీనివాసరావు, సుంకర ధనుంజయరావు,మండపాక కనకరావు, ముక్కు ఆదినారాయణ, గొర్లె లక్ష్మణరావు,గొర్లె సాయిదీప్, దన్నాన సత్తిబాబు, డి జి ఎం శ్రీను,గొర్లె శ్రీహరి,దన్నాన వంశీ, దన్నాన చిరంజీవి, దన్నాన స్వామి నాయుడు,దన్నాన మహేష్,వీవీ రత్నం, కుప్పుశెట్టి లక్ష్మణరావు, నారాయణశెట్టి శ్రీనివాసరావు, అముజూరు శివాజీ,జనసేన వీరమహిళ స్వప్న , మాత అప్పారావు, ఆదినారాయణరెడ్డి, జెనీ లక్ష్మణరావు, ఎన్ టి ఆర్ ఆది, జక్కంపూడి రామ్మోహనరావు, తిప్పాన బాబూరావు, దన్నాన లక్ష్మణరావు,మండల అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## చెత్త నుండి సంపద కాపాడుకునేందుకే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: చెత్త నుండి సంపదను కాపాడుకునేందుకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, ఇరిడి ఎంపీటీసీ కద్రక మల్లేశ్వరరావు తెలిపారు. శనివారం గుమ్మలక్ష్మీపురం మండలం, దుమ్మంగి పంచాయతి, గుణద గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వ్యర్థ పదార్థాలను చెత్తనుండి సంపదను సృష్టించడం కోసం గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అప్పుడే మనం ఆరోగ్యాంగా ఉంటామని, మనం వేసే ఈ అడుగు ఆంధ్ర రాష్ట్రాన్ని, భారత దేశాన్ని శుభ్రంగా ఉండేందుకు మన ఊరు నుండే మనం ప్రారంభించాలని, ఈ మేరకు యువత ముందుకు రావాలని సూచించారు. అనంతరం గ్రామస్తులు అందరితో ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగరాజు, సచివాలయం సిబ్బంది కపిల్ దేవ్, ఉపాధిహామీ సిబ్బంది శ్రీను, ఆశా వర్కర్లు, అంగన్ వాడి సిబ్బంది, యువత మహిళలు పాల్గొన్నారు.

## సంపద కేంద్రాల నుండి పంచాయతీలు ఆదాయం సమకూర్చుకోవాలి: ప్రభాకరరావు



గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల్లో తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు ప్రజలు అందజేయా లని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచా యతీలో శనివారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను మండల అధికారు లతో కలిసి పరిశీలించారు. ఈసంద ర్భంగా ప్రత్యేక అధికారి ప్రభాకర రావు మాట్లాడుతూ మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రా లను నిర్మాణం చేపట్టడం జరిగింద న్నారు.గ్రామపంచాయతీల్లో సేకరిం చిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుద్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు,తదితరులు పాల్గొ న్నారు.

## సీతంపేట ఐటీడీఏలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



సీతంపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: సీతంపేట ఐటిడిఏలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ వెంకటేష్, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధునిక వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ : రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అధిక దిగుబడులు, రాబడిని సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండల వ్యవసాయ పరిశోధనా మరియు విస్తరణ సలహా మండలి సమావేశం స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా 51 శాతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, 70 శాతం జనాభా వ్యవసాయ అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నట్లు చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ అనుబంధ రంగాలు ఒక యూనిట్ గా పనిచేయాలని, తద్వారా 16 శాతం వృద్ధిని సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కొన్ని సంస్థలు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలతో గతేడాది రాగి పంటను విస్తరించడం, కంది, మొక్కజొన్న పంటలను ప్రోత్సహించడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి విజయవంతం కావడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి 24 - 48 గంటల్లోగా నిధులను వారి ఖాతాల్లోకి జమచేయడం పట్ల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక రంగాలైన వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక , మత్స్య వంటి తదితర రంగాలను కూడా రైతులు అందిపుచ్చుకోవాలని, తద్వారా రైతులకు అధిక లబ్ధి చేకూరుతుందని అన్నారు. పంట పొలాలకు అవసరమైన సాగునీటిని నిల్వచేసుకునే ఫారం పండ్స్ ఏర్పాటుకు రైతులు ముందుకు రావాలని, ఉపాధి హామీ పథకం కింద వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులను కోరారు. అలాగే మూడేళ్ల పాటు 27 రకాల పండ్ల తోటలను సాగుచేసుకోవచ్చని, వాటిపై వచ్చే ఆదాయాన్ని రైతులు వినియోగించుకోవచ్చని సూచించారు. పశుగ్రాసం పెంచుకోవడానికి కూడా ఉపాధిహామీలో అవకాశం ఉందని, తద్వారా రూ.39వేల వరకు ఆదాయం లభిస్తుం దన్నారు. శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాలు రైతులకు చేరాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవా లని అన్నారు. ప్రకృతి వ్యవసాయం , ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడిని సాధించిన జిల్లాగా నీతి అయోగ్ మన జిల్లాను ఎంపిక చేసిన విషయాన్ని కలెక్టర్ ఈ సంద ర్భంగా గుర్తుచేసారు. జీడి, పసుపు, ఆయిల్ పామ్ పంటలను జిల్లాలో మరింత విస్తరించాలని, అదేవిధంగా అంతర్ పంటల వైపు రైతులు మొగ్గుచూపాలని కలెక్టర్ కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బిందు సేద్యం యూనిట్లపై గిరిజన రైతులకు శత శాతం, ఇతరులకు 90 శాతం వరకు సబ్సిడీ ఉందని, కావున వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గిరిజన రైతులు ఎఫ్.బి.ఓలను ఏర్పాటుచేసు కోవడం ద్వారా ఐదు ఎకరాలకు ఒక బోర్ వెల్ ను 50శాతం సబ్సిడీతో ఐటిడిఏ ట్రైబల్ సబ్ ప్లాన్ ద్వారా మంజూరుచేస్తామని , తద్వారా బిందు సేద్యం యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. 11 క్వింటాళ్ల నుంచి 27 క్వింటాళ్ల బుల్లిరాగు దిగుబడి వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నారని, చిరుధాన్యాలను జిల్లాలో ప్రోత్సహించేలా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులను కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు తెలుసుకోవాలని, వ్యవసాయ యాప్ ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పార్వతీపురం, వీరఘట్టం, సాలూరు ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, అద్దె ప్రాతిపదికన వాటిని వినియోగించుకోవచ్చని రైతులకు వివరించారు. ఏనుగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలో వాటికి శాశ్వత పరిష్కారం లభించవచ్చని అన్నారు. చెక్ డ్యాములు, కెనాల్స్ మరమ్మతు పనులను మరో రెండు మాసాల్లో ప్రారంభించి పూర్తిచేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.ప్రభుత్వంతో పాటు ప్రజలు, రైతులు భాగస్వామ్యం కావాలని, రైతులు శ్రమదానం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.పి.వి.సత్యనారాయణ, చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. ఎ.అప్పలస్వామి, ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా. జి.శివనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖాధికారి బి.శ్యామల, ఏపీసిఎన్ఎఫ్ అధికారి షణ్ముఖ, ప్రాజెక్ట్ వ్యవసాయ అధికారి జి.శ్రీనివాసరావు, కెవికె శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ఎన్.జి.ఓలు, ఇతర అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రావివలసలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




గరుగుబిల్లి, ఏప్రిల్ 19,మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యా వరణాన్ని పరిరక్షించుకుందామని మండల పరిధిలోని రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ఆయా వీధులలో శనివారం ర్యాలీ నిర్వహించడంతోపాటు కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు భరత్ కుమార్ మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం ప్రజలు ఆరోగ్యవంతముగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకురావడం జరి గిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగిపురపు శ్రీనివాసరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు,తదితరులు పాల్గొన్నారు.

## గోరడ కెనరా బ్యాంకు భవనం పీసా కమిటీ వశం



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్) : గుమ్మలక్ష్మీపురం మండలం, గోరడ గ్రామంలో గత పదేళ్లుగా కెనరా బ్యాంకును పైసా కూడా అద్దె చెల్లించకుండా గిరిజనులకు చెందిన కమ్యూనిటీ భవనంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో నేడు పీసా కమిటీ కి అధికారులు అప్పజెప్పారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెల నుండి ప్రతినెల 6800 అద్దె చొప్పున గోరడ పీసా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు నాగూరు మాజీ ఎమ్మెల్యే, గోరడ గ్రామస్తులు కోలక లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో శనివారం గోరడ గ్రామంలో పీసా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గతంలో ఐపాడ్ నిధులతో గోరడ గ్రామంలో ఉన్న గిరిజనుల అవసరాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మించామని, అయితే ఆ భవనం గిరిజనుల అవసరాలకు ఉపయోగపడకుండా పదేళ్ల క్రితం కెనరా బ్యాంకు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ విషయమై పోలమార్లు పార్వతీపురం ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకు వెళ్లామని, ప్రస్తుతానికి తమ కోరిక నెరవేరిందని అన్నారు. కెనరా బ్యాంకు వాళ్లు ఇచ్చిన అద్దెతో దేశ కమిటీ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు.

## నేడు మక్కువలో ఐదు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు



**మక్కువ , ఏప్రిల్ 19, (మేజర్ న్యూస్) :** విజయనగరంలో గల శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నేడు మక్కువ మండలంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ అక్కాన శ్రీరామమూర్తి తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ఆది వారము నాడు పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలంలో మక్కువ ,శంబర , కాశీపట్నం , కవిరిపల్లి , మార్కుండ పుట్టి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు కంటి వైద్యనిపుణులచే కంటి పరీక్షలు , ఆర్థో వైద్యనుపులచే కీళ్ల నొప్పులు , నడుము నొప్పులు, వాత నొప్పులు , ఎముకల నొప్పులు నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే జనరల్ వైద్యులచే జ్వరము , దగ్గు , జలుబు , షుగర్ , బిపి వ్యాధి పరీక్షలు నిర్వహిస్తుమని ఆయన తెలిపారు. రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వన్నట్టు తెలిపారు. మక్కువలో డాక్టర్ పి మల్లేశ్వరరావు ఆసుపత్రిలో , కాశీపట్నం లో గ్రామ సచివాలయం వద్ద , శంబర , మార్కుండపుట్టి , కవిరిపల్లి గ్రామాల్లో ఆయా రామ మందిరాల ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత వైద్య పరీక్షలు చేపట్టినట్టు తెలిపారు. ఆపరేషన్ పడే రోగులకు విజయనగరంలో గల శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యందు నామమాత్రపు ఖర్చుతో ఆపరేషన్ నిర్వహించబడనని , ఈ నేపథ్యంలో ఉచిత వైద్య సేవలను రోగుల సద్విని చేసుకోవాలని డాక్టర్ అక్కాన శ్రీరామ్మూర్తి తెలిపారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్).** : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అయ్యేందుకు ప్రతి ఒక్కరూ నెలలో మూడవ శనివారం పని చేయాలని మండల తాసిల్దార్ శేఖరం అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి గుమ్మలక్ష్మీపురం ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నెలలో ప్రతి మూడవ శనివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వలన గ్రామాలు స్వచ్ఛంగా తయారై స్వర్ణాంధ్రగా తయారయ్యేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్క ఉద్యోగి యువత కార్మికుడు విద్యార్థి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామాలను, కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ మేరకు అప్పుడే మనం ఆరోగ్యాంగా ఉంటామని, మనం వేసే ఈ అడుగు ఆంధ్ర రాష్ట్రాన్ని, భారత దేశాన్ని శుభ్రంగా ఉండేందుకు మన ఊరు నుండే మనం ప్రారంభించాలని, ఈ మేరకు యువత ముందుకు రావాలని సూచించారు. అనంతరం ఉద్యోగులు, ప్రజలందరితో ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఈవో పి ఆర్ డి నల్లి ధర్మారావు, భద్రగిరి ఇంచార్జి సిడిపిఓ రాజ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాల పంపిణీకి దరఖాస్తులు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** వెయ్యి రూపాయలు సబ్సిడీతో గిరిజన రైతులకు వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి సిహెచ్. ప్రసాదరావు తెలిపారు. వ్యవసాయ పరికరాలు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 24 అని, అవసరమైన రైతులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.బ్యాటరీ స్ప్రేయర్ కి 1000 సబ్సిడీ, పవర్ టిల్లర్ కు 1 లక్ష సబ్సిడీ,అలాగే పవర్ వీడర్, పవర్ స్ప్రేయర్, ట్రాక్టర్ పరికరాలకు 50% రాయితీ లభిస్తుందని అన్నారు.

## కొమరాడ మండల సమస్యలను పరిష్కరించాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** కొమరాడ మండలంలో పేరుకుపోయిన పలు సమస్యలను పరిష్కరించాలని కొమరాడ మండల తెదేపా నాయకులు ఎమ్మెల్యే జగదీశ్వరీకి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. వాటిలో కళ్ళికోట గ్రామానికి మంచినీటి సౌకర్యం, పరశురాంపురం గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కోళాయి, సిసి రోడ్డు, సైడ్ వాల్, లంజి గ్రామం నుండి కుంతేసు పంచాయితీ గూనకల్లు గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందిస్తూ పై సమస్యలకు సంబంధించిన అధికారులకు తెలియజేసి పరిష్కార దిశగా చర్యలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరాడ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**సీతంపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:**సీతంపేట గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాలను ర్యాలీ మరియు మానవ హారం చేసి సీతంపేట గ్రామ ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఈ వ్యర్థాలు అనగా పాడైపోయిన టీవీలు, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అన్నింటిని కూడా ఈ వ్యర్థాలుగా భావిస్తూ వాటిని సక్రమమైన మార్గంలో డిస్పోజ్ చేసి పర్యావరణాన్ని కాపాడాలని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ యు గోపాలకృష్ణ కోరారు.సదరు కార్యక్రమంలో గౌరవ ఎంపీడీవో టీ కృష్ణ గౌరవ సర్పంచ్ అరిక కళావతి గౌరవ డిఎల్పిఓ రాంప్రసాద్ పంచాయతీ కార్యదర్శి బి రామకృష్ణ, ఆర్ డబ్ల్యూ ఏ ఈ సత్యం ఎం ఈ ఓ ఆనంద్ రావు వెలుగు సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్వతీపురం / మన్యం జిల్లా

## పరిసరాలు బాగుంటే మనం బాగుంటాం

### మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**పార్వతీపురం, సాలూరు,ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** మన చుట్టు ప్రక్కల ఉన్న పరిసరాలు బాగుంటే మనం బాగుంటామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. స్వర్ణంధ్రా-స్వచ్ఛంధ్రాలో భాగంగా మంత్రి శనివారం సాలూరు మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన స్వర్ణంధ్రా-స్వచ్ఛంధ్రాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్ తల్లిదండ్రులపైనే ఉన్నదని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వమని వారికి ఎటువంటి అవసరాలు ఉన్నా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. ప్రతీ మూడవ శనివారం మన ఇళ్ళు, పని చేసే కార్యాలయాలతో పాటు చుట్టుప్రక్కల శుభ్రపరచుకోవాలని కోరారు. స్వచ్ఛంధ్రాలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరించి వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం ద్వారా సంపద సృష్టించడం ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూరుతుందని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛంధ్రా కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



**సీతానగరం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రజలు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సస్యశ్యామలంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మక తీసుకొచ్చారన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మనకి ఎంత ఉపయోగకరంగా ఉంటాయో అవి ఎక్స్పైర్ అయిపోయిన తర్వాత చాలా ప్రమాదకరమన్నారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఇ-వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇ-వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో వెయ్యాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పదివేల జనాభా కంటే ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ కార్యకలాపాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నివారించేందుకు అందరూ సహకరిస్తేనే ఈ స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. అలాగే పార్వతిపురం మున్సిపాలిటీలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, జిల్లా ప్రత్యేక భరత్ కుమార్ గుప్తాతో పాటు అన్ని శాఖల అధికారులు, రౌతు వేణుగోపాల్ నాయుడు. కంకణపల్లి అరవింద్. గాజాపు శీను. సబ్బా నా శీను.కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దండి

**పార్వతీపురం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ :** ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రు లను ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం డివిఎంఎం పాఠశాల వద్ద సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ప్రత్యేక అవసరాల పిల్ల లను పేరుపేరునా పలకరించి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు అటువంటి




పిల్లలకు అపారమైన శక్తి ఉంటుందని దానిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాల అధిరోహించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తల్లిదండ్రులుకు సూచించారు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ విద్యాసంస్థలనలను చేపడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కార్పొరేట్ దీటుగా ఫలితాలు సాధించేలా అనేక సంస్కరణ చేపట్టారు అన్నారు.

## నేటి నుంచి జీవీఎంసీకి మంచి రోజులు

### విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాసం నెగ్గిన సందర్భంగా కూటమి కార్పొరేటర్లకు విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలియజేశారు.˝జీవీఎంసీలో వైసీపీ అరాచకాలు భరించలేకనే కార్పొరేటర్లు మేయర్ పై తిరుగుబాటు జెండా ఎగరేసారు. అవిశ్వాసం నెగ్గి నగరాభివృద్ధి పాటుపడేందుకు కార్పొరేటర్లు పాటుపడ్డారు. గత వైసీపీ పాలనలో జీవీఎంసీలో జరిగిన అభివృద్ధి శూన్యం. విశాఖ మహా నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఈ విజయంతో విశాఖ నగర వాసుల ఆకాంక్షలు నెరవేరాయి. జివిఎంసికి మంచి రోజులొచ్చాయి. కూటమి పాలనలో విశాఖను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

## ఇది కూటమి విజయం


### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ :** విశాఖ దక్షిణ నియోజక వర్గ శాసన సభ్యులు, విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ జీవీఎంసీ మీడియా పాయింట్ వద్ద పలు అంశాలు ప్రస్తావించారు. ఇది కూటమి విజయమని.. కూటమి పాలన పై ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లు ఇచ్చిన విజయమన్నారు. నాలుగేళ్లు వైసీపీ పాలన లో జీవీఎంసీ నలిగి పోయిందని.. అవినీతి తో ఖజానా లూటీ చేశారన్నారు. కనీసం ఒక్క కార్పొరేటర్ కూడా వార్డ్ లో ఒక్క వీధి దీపాన్ని వెలగనివ్వలేదు అన్నింటికి ఒక్కకే ఒక్క సమాధానం చెప్పామని.. చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్‌కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే చోట నాలుగేళ్ల క్రితం నన్ను బాధ పెట్టారని.. ఇప్పుడే ఇదే చోట మేము గెలిచి చూపించామని.. కాలం ఏదీ చూస్తూ ఊరుకోదన్నారు. ఇక కూటమి పాలన లో విశాఖ అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.

## అరాచక పాలన నుంచి విశాఖకు విముక్తి

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ :** మేయర్ పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో 4 ఏళ్ల వైసీపీ అవినీతి, అరాచక పాలన నుంచి విశాఖకు విముక్తి లభించిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. అధికార మదంతో జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ సాగించిన దౌర్జన్యాన్ని, దారుణాలను ప్రజలెవరూ మర్చిపోలేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నగరాన్ని అభివృద్ధి బాట పట్టిస్తామని... ప్రజారంజక పాలన అందించి జీవీఎంసీని రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతామన్నారు. వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా, ఏకతాటిపై నిలిచి అవిశ్వాస తీర్మానాన్ని గెలిపించిన కూటమి కార్పొరేటర్లకు, నాయకులకు ఎమ్మెల్యే గంటా అభినందనలు తెలియజేశారు.

## రోటరీ సేవలు స్ఫూర్తిదాయకం

### కొనియాడిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ





**విశాఖపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** రోటరీ సభ్యులు సేవా స్ఫూర్తితో పని చేయడమే కాకుండా నిజ జీవితంలో కూడా వారు అలానే వ్యవహరించాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రామ్‌నగర్‌లోని రాక్‌డేల్ హోటల్‌లో జరిగిన రోటరీ వ్యవస్థాపకులు పాల్ హారిస్ 157వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది రోటరీ సభ్యులు సర్వీస్ ఎబౌ సెల్ఫ్ అంటూ చెప్పుకుంటుంటారని అందుకు తగ్గట్టుగా నిజ జీవితంలో ఉండాలన్నదే తన అభిమతంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి విశాఖ పట్నం మర్చంట్ నేవీ అధ్యక్షులు కాళీ ప్రసాద్ సభాధ్యక్షత వహించగా రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం అధ్యక్షులు వినయ్ గాంధీ, వైజాగ్ సురభి కార్యదర్శి సత్యశ్రీ, వైజాగ్ డైమండ్స్ అధ్యక్షులు నీరజ తదితరులు మాట్లాడుతూ తమతమ యూనిట్లు అందిస్తున్న సేవలను వివరించారు.

## వైద్య విద్యార్థి ఆత్మహత్యపై దర్యాప్తు చేయిస్తాం: గంటా

**తగరపువలస, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** ఎన్.ఆర్.ఐ. మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థి శ్రీ రామ్ దత్త ప్రణీత్ ఆత్మహత్యపై దర్యాప్తు చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. శనివారం మెడికల్ కాలేజీ మార్చురీలో విద్యార్థి మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సమాజంలో అత్యున్నతమైన వైద్య వృత్తిని అభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. పరీక్ష జరుగుతున్న సమయంలో ఇన్విజిలేటర్ ఓ.ఎం.ఆర్. షీట్ తీసుకున్నారని, విద్యార్థి ప్రాధేయపడినా వినలేదని తోటి విద్యార్థులు చెబుతున్నారన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి దూకినప్పుడు ఆపడానికి ప్రయత్నించినా రక్షించలేకపోయామని చెప్పారని వివరించారు. మొత్తం సంఘటన సీసీ ఫుటేజ్ లో నిక్షిప్తమై ఉన్నందున పూర్తి స్థాయి దర్యాప్తు చేయిస్తామని చెప్పారు.

## ఎంపీడీవో సమావేశ మందిరానికి మరమ్మత్తులు

### 'సూర్య' వార్తకు స్పందన



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్):** స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరం సీలింగుకు అధికారులు శనివారం మరమ్మతులు చేపించారు. శనివారం సూర్య పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఎంపీడీవో సాల్మన్ రాజు, ఇఓపిఆర్డి ధర్మారావు లు శనివారం సీలింగ్కు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తాత్కాలికంగా మరమ్మతులు చేపించామని తెలిపారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో కార్యక్రమం అంతా శుభ్రత చేస్తూ, సదరు సీలింగ్ కూడా తాత్కాలికంగా క్లియర్ చేయడం జరిగిందన్నారు.




కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య లో రిపోర్టర్లుగా ఈ క్రింది సెంటర్‌లలో పనిచేయుటకు కావలెను.

1. గాజువాక 2. గోపాలపట్నం 3. మర్రిపాలెం 4. కంచరపాలెం 5. మద్దిలపాలెం 6. హెల్త్ సిటీ 7. అగనంపూడి 8. మహారాణిపేట

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

# స్వచ్ఛ పార్వతీపురం లక్ష్యంగా ముందుకు సాగుదాం: భరత్ గుప్తా

**సీతానగరం, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** స్వర్ణ ఆంధ్రా , స్వచ్ఛ పార్వతీపురం లక్ష్యంగా ముందుకు సాగుదామని జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చని ఆయన వివరించారు. మండలంలో శనివారం ఉదయం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్రతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన శాసనసభ్యులతో కలిసి మొక్కలను నాటారు. అలాగే పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా చీపురును చేతపట్టి పరిసరాలను శుభ్రం చేసారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ పార్వతీపురం కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతతో ప్రతీ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకునేందుకు అన్ని విధాల సహకరించాలన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. పరిసరాల పరిశుభ్రత కేవలం పరిశుద్ధ కార్మికుల బాధ్యత



మాత్రమే కాదని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్న భావన అందరూ పెంపొందించుకోవాలని సూచించారు. డయేరియా, మలేరియా, చికెన్ గునియా తదితర రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిశుభ్ర వాతావరణాన్ని నిర్మించుకోవాలని తెలిపారు. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ, నేచర్ తదితర అనేక సర్వే సంస్థలు కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణపై హెచ్చరిస్తున్నాయని, అందుకే ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ మన రాష్ట్రం, మన జిల్లా ఆరోగ్యకరంగా ఉండాలంటే స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వచ్ఛత, శుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు దోహదపడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలికి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. ఘన, ద్రవ వ్యర్థాలను వేరు చేసి ఇంటింటికీ చెత్త సేకరణకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లను అందివ్వాలని అన్నారు. అనంతరం మండలంలోని పెద బోగీల చెత్త నుంచి సంపద కేంద్రం లో వర్మీ కంపోస్ట్ ఉత్పాదకతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రీన్ అంబాసిడర్ల పనితనానికి కలెక్టర్ అభినందిస్తూ, దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, వారితో కలిసి టీ తాగారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇంటి నుంచి చెత్తను సేకరించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు చెత్త నుంచి సంపద లభిస్తుందని తెలిపారు. అయితే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై విస్తృత అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామ చంద్ర రావు, తహశీల్దార్ కె.ప్రసన్న కుమార్, ఎంపీ డి ఓ పి.త్రివిక్రమ రావు, జిల్లా పంచాయితీ అధికారి టి.కొండల రావు, డి ఎల్ పి ఓ ఎం.నాగభూషణ్ రావు , జిల్లా రిసోర్స్ పర్సన్ ఏ.గణపతి , ఈ ఓ పి ఆర్ డి వర్మ , తదితరులు పాల్గొన్నారు .

## స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలి



**గరుగుబిల్లి ,ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా గ్రామములోని ఆయా వీధు లలో ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రం చేసే కార్యక్రమమును చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటు వంటి వ్యాధులు ప్రబలవని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు జోసఫ్, జెజేటి తిరుపతిరావు, బొంతాడ జానకి పాల్గొన్నారు.

## సీతంపేట ఏరియా ఆసుపత్రిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**సీతంపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** సీతంపేట ఏరియా ఆసుపత్రి లో సూపర్ రెండెంట్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఆసుపత్రిలో ఎందుకు పనికి రాణి,ఎలట్రానిక్ పరికరాలును డిస్పాజ్ చేసారు. ఆసుపత్రి ప్రాంగణం లో శ్రీనివాస్ రావు తమ సహచర వైద్యులు, సిబ్బందితో మొక్కలు నాటారు. అలాగే ఆశ్రమ పాఠశాలలు సీతంపేట, హడ్డుబంగి, దోనుబాయ్, మల్లి, పొల్ల, శాంబాం, ముత్యాలు, పూతిక వలస, సామరల్లి లలో చెంద్ర రావు, రామ్మోహన్ రావు, విజయలక్ష్మి, అమల ఉమావాణి, సుకుమార్, నారాయుడు,సుందరావు, శ్రావణి, శారద, భాస్కర్ రావు ల ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టారు, బాలికలు, బాలురు పోస్ట్ మెట్రిక్ వసదిగృహా ల్లో శారద, రాజారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.




## చంద్రబాబు పుట్టినరోజు వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**గరుగుబిల్లి,ఏప్రిల్ 19,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుక లను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కొప్పల సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆయా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్య కర్తల నడుమ కేకును టకట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించ నున్నామన్నారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించ నున్నామన్నారు. ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామా లలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పుట్టినరోజు వేడు కలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పసుపురెడ్డి కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే జయక్రిష్ణ



**సీతంపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** సీనియర్ పాత్రికేయులు పసుపురెడ్డి లోకేశ్వరరావు తండ్రి పసుపు రెడ్డి కామేశ్వరరావు ఇటీవల మృతి చెందారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ పాలకొండ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శనివారం సాయంకాలం వచ్చి వారి కుటుంబానికి పరామర్శించారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాజరైన ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ హిమరక పవన్ హి మరక ప్రసాద్ పాల్గొన్నారు

## పర్యావరణపరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించు కుందాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందామని పార్వతీ పురం మండల ప్రత్యేక అధికారి యం. సుధారాణి అన్నారు. శనివారం మండలం లోని వెంకంపేట గ్రామం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రజలు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రజలు అంత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలంతా సస్యశ్యామలంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మక తీసుకొచ్చారన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మనకి ఎంత ఉపయోగకరంగా ఉంటాయో అవి ఎక్స్పైర్ అయిపోయిన తర్వాత చాలా ప్రమాదకరమన్నారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఇ- వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఇ-వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో వెయ్యాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పదివేల జనాభా కంటే ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ కార్యకలాపాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే పార్వతిపురం మండలం లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో యం పి డి ఓ, ఈ ఓ పి ఆర్ డి, ఏ పి యం సన్నీబాబు,వెంకంపేట యం పి టి సి ఆశ వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది,ఏ పి ఓ కృష్ణారావు,అన్ని శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ-వ్యర్ధాలను శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, గృహాల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఇ-వ్యర్థాలు శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. లేదంటే వాటి నుంచి వెలువడే రసాయినాలు చాలా ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో ఉన్న ఇ-వ్యర్థాలను మునిసిపల్ కార్యాలయ చెత్త సేకరణ వాహనంలోకి కలెక్టర్ డంప్ చేయించారు. ఈ వ్యర్థాలను సరైన రీతిలో తొలగించి రీసైక్లింగ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా ప్రైవేటు కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, గృహాలలో వినియోగించకుండా ఉండే వ్యర్థాలను గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని సూచించారు. ఇ-వ్యర్థాలపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 21న జరగనున్న ధర్నా కార్యక్రమం రద్దు

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్):** గుమ్మ లక్ష్మి పురం మండలం, రేగిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేయాలని, ఈనెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమం విరమించి నట్లు గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం, ట్రైబల్ రైట్స్ ఫోరమ్ నాయకులు పాలక రంజిత్ కుమార్, పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, ఇంటికొప్పల రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట రమేష్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐ టీ డి ఏ, పి ఓ లకు ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో అందరూ భాగస్వామ్యం కావాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 19 (మేజర్ న్యూస్).** : స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జియ్యమ్మ వలస వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎన్. ముని కుమార్ బాబు కోరారు. శనివారం స్థానిక వెటర్నరీ డిస్పెన్సరీలో ఉన్న పరిసరాలను శుభ్రం చేసి ఈ వేస్ట్ మెటీరియల్ మీద అవగాహన కల్పించారు. అలాగే వెటర్నరీ డిస్పెన్సరీ చుట్టూ మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరు తూ గ్రామంలోని ఆయా వీధులలో ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ మహేష్ పర్యటించారు. ఈసంద ర్భంగా సర్పంచ్ మహేష్ మాట్లా డుతూ మన ఊరు మనబడిని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తెలియ జేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరు గైన విద్యా బోధన చేయడం జరుగు తుందన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం, తదితర వాటిని అందజేయడం జరుగుతుందన్నారు.ఈకార్య క్రమంలో మాజీ సర్పంచ్ గుల్ల కాశి నాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జోసఫ్, బొంతాడు జానకి, పి తవిటి నాయుడు ,సి ఆర్ పి బోను రామ కృష్ణ, అంగన్వాడి వర్కర్లు ఎం సావిత్రి పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈమేరకు తోటపల్లి ప్రాజెక్టు కుడి కాలువ వద్ద ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం కు రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన నారాయణ స్వామి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని పేర్కొన్నారు.అనేకమంది నాయ కులతో కలిసి భారతదేశ స్వాతంత్ర పోరాటాలలో పాల్గొని పలు పర్యా యాలు జైలుకు వెళ్లారన్నారు.గౌతు లచ్చన్న క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ రాజుకు వ్యతిరేకంగా నిర్భయ పోరా టం చేసినందుకు గాను సర్దార్ బిరుదు లభించిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన నారాయణస్వామి మాట్లాడుతూ రైతులు వెనుకబడిన తరగతులు మరియు బలహీన వర్గాలకు నాయకత్వం వహించిన నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు.ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో ఆరోగ్యానికి హానికరం: భాస్కరరావు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, విస్మరించబడిన విద్యుత్ పరికరాల తో ఆరోగ్యం,పర్యావరణంపై హానికర ప్రభావం ఉంటుందని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆసు పత్రి ఆవరణలను పరిశీలించి సిబ్బందితో కలిసి ప్రాంగణమును శుభ్రం చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రిలో నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు,విద్యుత్ ఉపకరణాలను సేకరించారు.వాటిని పరిశీలించి తగు అధికారికి పద్ధతుల ద్వారా డిస్పోజ్ చేయాలని సూచిం చారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ చాలా కాలం విని యోగించిన తర్వాత ఇక పని చేయవు లేదా కావాల్సినవి కావు అనే ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తగు సాంకేతిక పద్ధతుల ద్వారా పారవేయాలని లేకపోతే పర్యావర ణానికి, ఆరోగ్యానికి తీవ్ర మైన నష్టం వాటిల్లుతుందని తెలిపారు.వీటిలో ఉండే సీసం, పాదరసం,కాడ్మియం వంటి విషపూరిత పదార్థాలు నీరు, గాలి,నేలను కలుషితం చేస్తాయన్నా రు.తద్వారా మనుషులు, జంతు వులకు హానికలిగిస్తాయన్నారు. ఎక్కడ పడితే అక్కడ పారవేయ రాదని,అధికారికంగా నిర్దేశించిన రీ సైక్లింగ్, సాంకేతిక విధానాలను అవలంభించాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లాలో 37 పిహెచ్సీలు,5 యు పిహెచ్సీల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వైద్యాధికారులు,వైద్య సిబ్బంది నిర్వహించారన్నారు.ఆరోగ్యంపై ఎలక్ట్రానిక్ వ్యర్థాల ప్రభావం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు, వైద్యాధికారి డాక్టర్ ఎస్.సంతోష్ కుమార్, ఎంపిడిఓ జి పైడితల్లి,ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు,డెమో యోగీశ్వ రరెడ్డి,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, వైద్య సిబ్బంది చింతాడ ఉదయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించండి



**సీతంపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:** గిరిజనసంక్షేమ బాలుర గురుకుల పాఠశాల సీతంపేట లో ప్రిన్సిపల్ జి నీలం నాయుడు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అటల్ టింకరింగ్ లాబ్స్(బూ ట్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చివరిరోజైన మూడవ రోజు ముగింపు కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అధికారి గిరడ లక్ష్మణరావుమాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టత్మక%శీ%గా అటల్ టే కరింగ్ లాబ్లకు లక్షలు రూపాయలు కేటాయిస్తూ 21 శతాబ్దపు నైపుణ్యలను అందించడానికి కృత నిశ్చాయంతో పనిచేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని సమాజం ఎదురుకుంటున్న సమస్యలకు మంచి పరిష్కారం చూపే ప్రాజెక్ట్ లను తయారుచేయాలని కోరారు. అకడమిక్ మోనటరింగ్ అధికారి కోటిబాబు మాట్లాడుతూ ఐటీడీ ఏ పరిధిలో ఒక్క సీతంపేట మండలానికే 9 ఏ ఎల్ టి ఎస్ ప్రభుత్వం కేటాయించిందని అన్ని ప్రయోగ శాలలు మంచిగా పనిచేయాలని కోరారు. ఈ బూ ట్ క్యాంపు ద్వారా నేర్చుకున్న అంశాలను నిజ జీవితంలో ఉపపయోగపడేలా చూడాలని కోరారు మండలంలో గల 7 అటల్ ల్యాబ్ పాఠశాలల నుండి 40 మంది విద్యార్థులు ఈ బూట్ క్యాంపు కు హాజరయ్యారు. నిపుణులైన మెంటార్స్ చే కోడింగ్ తో పాటు అడ్రినో బోర్డు, బ్రెడ్ బోర్డు లను వినియోగించే ప్రాథమిక పరిజ్ఞానం నేర్చుకుని 6 మేటాలిక్ రోబో, ఫైర్ టెక్షన్ సెన్సర్, డిస్టెన్స్ బేస్డ్ ఎల్ ఈ డి బ్లీంక్, రైన్ డ్రాప్ సెన్సర్, మోషన్ సెన్సర్ ప్రాజెక్ట్ వంటి ప్రాజెక్టలను విద్యార్థులు స్వయంగా తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. జిల్లా సైన్స్ అధికారి, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బూట్ క్యాంపు లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూమి ఆరోగ్యమే మన ఆరోగ్యం

## రీజనల్ తీమోటిక్ లీడ్ ప్రకాష్



**గరుగుబిల్లి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:** భూమి ఆరోగ్యమే మన ఆరోగ్యమని పార్వతీపురం మన్యం జిల్లా పకృతి వ్యవసాయం రీజనల్ తిమోటిక్ లీడ్ కె ప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ%శీ% చేస్తున్న రైతులతో నవధాన్యాలు సాగు ప్రాముఖ్యత గురుంచి వివరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ తిమోటిక్ లీడ్ ప్రకాష్ మాట్లాడుతూ భూమిపై ఏవిధమైన రసాయనిక ఎరువులు - పురుగు మందులు వాడకుండా సహజంగా లభించే వనరులను ఉపయోగించుకోవడం వలన మన ఆరోగ్యాలు బాగుంటా యన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు అనుకూలంగా పడుతున్నం దున ఒక ఎకరానికి 25 నుంచి 30 రకాలు నవధాన్యాలు తొలకరి జల్లులు ముందు వేసుకోవడం వలన భూమి సారవంతం చెందడంతో పాటు ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు.పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరగడానికి అవకాశం కలుగుతుందని ,పండించిన ఆహార ఉత్పత్తులు వినియోగించడం వల్ల ఆరోగ్యంగా వుంటారన్నారు.నేటి పరిస్థితులలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఈమేరకు పప్పుధాన్యాలు,చిరు ధాన్యాలు, తృణధాన్యాలు ,నూనె గింజలు, సుగంధ ద్రవ్యాలు ,ఆకు కూరలు, కూరగాయలు, తీగ జాతి మొదలగు రకాలు విత్తనాలు కలిపి వేసుకోవాలన్నారు.దీని వలన ఇంటికి అవసరాలకు మరియు పశువుల మేతకు కూడా ఉపయోగ పడుతుందన్నారు.రీజనల్ పరిధి లోని అన్ని జిల్లాలలోని గ్రామాలలో నవ ధాన్యాలు ప్రతీ రైతు వేసుకు నేలా కార్యకర్తలు అందుబాటులో వుండాలని సూచించడం జరిగింద న్నారు.ఆరు తడి పంటలు శ్రీపద్ధతి లో వరి,రాగులు, పప్పుదినుసులు, చిరు ధాన్యాలు , వాణిజ్య పంటలు వేయడం వలన రైతులు త్వరితంగా అభివృద్ధి చేందుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, మండల ఇన్చార్జి వి పోలినాయుడు,డి వెంకటనాయుడు, బ్రహ్మ ,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆదిత్య జూనియర్ కాలేజీలో జాబ్ మేళా.

ప్రముఖ ఫార్మసిటికల్ కంపెనీ
గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ జాబ్ డ్రైవ్



రణస్థలం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం హెడ్ క్వార్టర్లో గల ఆదిత్య డిగ్రీ కాలేజీలో ప్రముఖ ఫార్మసిటికల్ కంపెనీ గ్రామీల్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ వారు జాబ్ మేళా నిర్వహించారు ఈ జాబ్ మేళాలో 60 మంది పాల్గొనగా వారికి ఇంటర్వ్యూలు, రాత పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ బిఎస్సి చదివిన విద్యార్థులు ఉద్యోగాలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఎంపికైన ఇంటర్మీడియట్ పాస్ అయిన వారికి ఉద్యోగం తో పాటు డిగ్రీ చదివిస్తూ.. స్వర్ణ భారతి ట్రస్టు ద్వారా శిక్షణ కల్పిస్తూ స్టైపెండ్ అందిస్తున్నారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ జాహ్నవి, సంధ్య ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ వారు రామాంజనేయులు మరియు గిరి ఈ జాబ్ మేళా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులను వెంటనే సెలెక్ట్ చేసి శిక్షణ నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలియజేశారు. జాబ్ మేళాలో ఎంపికైన వారికి 2నెలల శిక్షణలో భోజనము మరియు వసతి సౌకర్యం కల్పిస్తూ, అనంతరం పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గ్రాన్యువల్స్ ఇండియా లిమిటెడ్ (గాగిలాపూర్) యూనిట్లో ఉద్యోగం కల్పిస్తామని తెలియజేశారు. ఈరోజు జరిగే జాబ్ మేళాలో పాల్గొనలేకపోయిన వారు రేపు 20 21 తేదీలలో విజయనగరం జిల్లా విశాఖపట్నం యూనిట్లలో జరిగే జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందుకోవాల్సిందిగా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఫార్మసిటికల్ కంపెనీ హైదరాబాద్ హెచ్.ఆర్ ప్రతినిధులు సంధ్యా, జాహ్నవి రామాంజనేయులు గిరి తెలిపారు.

## ఆసుపత్రిలో అగ్నిప్రమాదాలు జరిగేటప్పుడు ఎలాంటి చర్యలు చేపట్టాలి



రణస్థలం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ :

ఫైర్ వారోత్సవాలలో భాగం గా శనివారం హాస్పిటల్ సేఫ్టీ లో భాగం గా గ్లోబల్ స్పెషాలిటీ హాస్పిటల్, పైడిభీమవరం నందు హాస్పిటల్ లో ఫైర్ వలన అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి , అగ్ని ప్రమాదాలు జరిగినపుడు వాటిని ఎలా నివారించాలి మరియు ప్రమాదం జారకుండా వారు తీసుకునే జాగ్రత్తలు గురించి వివరించి అగ్నిమపాక సిబ్బంది హాస్పిటల్ సిబ్బంది తో డ్రై కెమికల్ పౌడర్ ఎక్స్టెన్ జై గైషర్స్ మరియు %ఎశీ%2 ఎక్స్టెన్ గైషర్స్ లను ఎలా ఉపయోగించాలి అని డెమో చేసి హాస్పిటల్ సిబ్బంది అందరికి అవగాహన కల్పించడమైనది మరియు వారితో డెమో చేపించటం జరిగినది చివరగా ఫైర్ సేఫ్టీ నకు సంబందించిన కరపత్రాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారి పైల అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛంధ్ర ర్యాలీ.

డుంబ్రిగుడ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:-



స్వచ్చంంద్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల కేంద్రంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల నుంచి మండల కేంద్రం మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వ్యర్థాలను, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది లక్ష్మణ్, నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్రలో అందరి భాగస్వామ్యం అవసరం

-పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
-స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్




ఆమదాలవలస, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ పిలుపునిచ్చారు. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర పై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై పట్టణ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు ప్రయత్నాన్ని చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులను విడుదల చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో చెత్తకు పన్ను వేసే జీవోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పై పన్నును తొలగిస్తూ జీవోను విడుదల చేసినట్లు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రతి ఒక్కరూ భావించి పరిసరాల పరిశుభ్రత నాంది పలకాలన్నారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం వలన పారిశుద్ధ్యం మెరుగుపరచడం వలన పరిసరాల పరిశు భ్రత జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, ఆర్ఐ గోవిందరావు, ఎంపీడీవో వాసుదేవరావు, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి జిల్లా పార్లమెంటరీ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ చాపర సుధాకర్, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, పార్టీ నాయకులు కూన ఆంజనేయులు, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, బొడ్డేపల్లి విజయ్, కూన రాము, రెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కోసమే జనసేన చలివేంద్రం ప్రారంభం



సరుబుజ్జిలి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్

ప్రజల దాహార్తిని తీర్చేందుకు జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జనసేన పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు అన్నారు. సరుబుజ్జిలి మండల కేంద్రంలో గిడుగు రామ్మూర్తి స్ఫూర్తితో జనసేన మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన వేసవి దృష్ట్యా ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి ఇటువంటి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల సరుబుజ్జిలి మండలం జనసేన నాయకులకు అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ మాట్లాడుతూ ముందుగా ఈ చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన మండలంలోని జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చలివేంద్రం ద్వారా నిత్యం ప్రజలకు మజ్జిగ, మినరల్ వాటర్ సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కీర్తి సుశీల, తులగాపు ధనుంజయ్, పేడాడ రమణ, మిన్నారావు, బాల మురళీ, తోట అప్పలరాజు, భార్గవ్, రాంబాబు, ప్రసాద్, కళ్యాణ్, సురేష్, నరేష్, నారాయణ, శివ, యశ్వంత్, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



నందిగాం:ఏప్రియల్ 19:సూర్య మేజర్ న్యూస్. ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు నందిగాం మండలం పెద్ద తామరపల్లి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పాల్గొని గ్రామంలో డ్రైనేజీలు క్లీన్ చేయించడం మరియు గ్రామస్తులు కి చెత్త పైన శుభ్రత పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గారు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## ప్రజల ప్రాణాలతో చలగాటమా...





ఆరిలోవ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్

జీవీఎంసీ, 9వ వార్డు, సంజయ్ గాంధీ లో రొంగలి కృష్ణ అనే వ్యక్తి ఫుట్ పాత్ ఆక్రమించి వెల్డింగ్ షాప్ నడుపుతు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారనే కథనాన్ని సూర్య దినపత్రికలో ప్రజల ప్రాణాలతో చెలగాటమా..... అనే కథనాన్ని శుక్రవారం ప్రచురించడంతో జీవీఎంసీ అధికారులు, సచివాలయం కార్యదర్శి వీరేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నాజీ రావు స్పందించి జీవీఎంసీ సిబ్బందితో కలిసి అక్కడ ఉన్న ఇనుప గేట్లు, ఇనుప రాడ్లు వెల్డింగ్ మిషన్లు ను అక్కడి నుంచి తొలగించి, ఫుట్ పాతను ఆయనతోనే శుభ్రం చేయించారు. ప్రజలను ఇబ్బందులు పెడుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వెల్డింగ్ కృష్ణ ను అధికారులు వార్నింగ్ ఇచ్చారు. మరోసారి ఫుట్ పాత పై పనులు చేస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి షాపు మూసివేస్తామని హెచ్చరించారు. చుట్టుపక్కల షాపుల వారి వివరణ కోరగా గత కొన్నేళ్లగా మా షాపులు ఎదురుగా ఫుట్ పాత పై పనులు చేస్తున్నాడని అడిగితే దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాసులాడుతున్నాడని వాపోయారు. కొంతవరకు భయంతో ఆయనపై ఫిర్యాదు చేయడానికి వెళ్లలేదని అన్నారు. సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి మాకు న్యాయం జరిగిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థులకు న్యాయం చేయాలి:

### అఖిల పక్ష నాయకులు డిమాండ్:



బొబ్బిలి :పట్టణంలో ఉన్నటువంటి సిబిఎం బాలికొన్నత పాఠశాల అక్రమ రిజిస్ట్రేషన్ పై గౌరవ శాసనసభ్యులు బేబీ నాయన తక్షణమే స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మం నాయుడు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న కోరారు. శనివారం పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై గత కొంతకాలంగా ప్రజా సంఘాలువిద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యే గారు ప్రెస్ మీట్ లో సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక కమిటీ వేసి ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే యాక్షన్ తీసుకుంటామని నాయన చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.దీని ప్రకారం సిబిఎం స్కూల్ క్రయ విక్రయాలు, సిబిఎం స్కూల్ గుర్తింపు రెన్యూవల్ చేయాలని, స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ వెంటనే రద్దు చేయాలని స్కూల్ గుర్తింపురెన్యువల్ చేయకపోవడం వలన విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారయ్యే పరిస్థితి వస్తుందని చెప్పారు. విద్యార్థుల జీవితాలతో డిప్యూటీ డీఈవో, జిల్లా విద్యాశాఖ అధికారులు చెలగాటం ఆడటం అన్యాయమని అన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

### ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, ఏప్రిల్ 18ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు పిలుపునిచ్చారు. శనివారం నెల్లిమర్ల పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రజలు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ప్లాస్టిక్ వస్తువులు మనకి ఎంత ఉపయోగకరంగా ఉంటాయో అంతే ప్రమాదకరంగా తయారవుతాయని చెప్పారు ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఇ- వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇ-వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో వేయాలని సూచించారు. ప్రధానంగా పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నినివారించేందుకు అందరూ సహకరిస్తేనే ఈ స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ ఎ తారక్ నాథ్, చైర్ పర్సన్ బంగారు సరోజిని, టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, క్లస్టర్ ఇన్చార్జి అట్టాడ శ్రీధర్, కూటమి నాయకులు భాను ప్రకాష్, బంగారు శంకరరావు, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, వీరభద్రరావు, ముడిమంచి లక్ష్మణ, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### పూసపాటి రాగులో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఎంఈఓ రాజకుమార్ వెల్లడి

పూసపాటిరేగ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ : నిష్ణాతులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని మండల విద్యాధికారి రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పూసపాటిరేగలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక సర్పంచ్ సీతారాం, మండల విద్యాధికారి రాజ్ కుమార్ ర్యాలీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యాకరోప దుస్తులతో పాటు పాఠశాల భవనాల్లో మౌలిక సదుపాయాలు, ఉత్తమ ఫలితాలు సాధన



ఆంగ్ల మాధ్యమం వంటివి ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని నీలిమ,సూర్యనారాయణ, బంగారు రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుదరాయవలసలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర..!

### ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ,ఎమ్మార్వో.!




మెరకముడిదాం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్. "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమము పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు ఆధ్వర్యంలో శనివారం బుదరాయవలసలో భారీ ర్యాలీని నిర్వహించారు. దీనితో పాటు ఎంపీడీవో భాస్కరరావు ఆదేశాలతో మండలంలో 29 గ్రామ పంచాయతీల లోనూ ఆయా పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో " స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" పై అవగాహన ర్యాలీలును నిర్వహించారు. బుదరాయవలసలో ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాల నియంత్రణపై నిర్వహించిన ర్యాలీలో ఎంపీడీవో భాస్కరరావు, మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ తో పాటు, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కరరావు మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర "పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థ పదార్ధముల నిషేధం పై ప్రజలందరూ ప్రత్యేక దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం బుదరాయవలస గ్రామంలో బారీ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీలో ఎంపీడీవో భాస్కరరావు, ఎమ్మార్వో అజూ రఫీ జాన్, సర్పంచ్ సారిక తమ్మి నాయుడు, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సరిది. రాము నాయుడు, మాజీ జడ్పిటిసి పెందుర్తి సింహాచలం, మాజీ సర్పంచ్ రెడ్డి.వెంకట నాయుడు, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి బాలి మహేష్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి హరికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ శివకుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చీపురు పట్టిన ఎమ్మెల్యే బేబీనాయన:



బొబ్బిలి, ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం బొబ్బిలి పట్టణంలో ఉన్న రాణీ మల్లమ్మదేవి పార్కులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిగౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొని పార్కులో ఉన్న చెత్తను స్వయంగా శుభ్రం చేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్.రామలక్ష్మి మరియు సిబ్బందితో కలిసి పార్కు అంతా పరిశీలించి, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వార్డుకి సంబంధించిన నాయకులను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కమిషనర్ శ్రీమతి ఎల్.రామలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన , టీడీపీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి స్వచ్ఛ సమాజం సాధించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు మరియు 8వ వార్డు కౌన్సిలర్ శ్రీ రాంబర్కి శరత్, బొబ్బిలి పట్టణ టీడీపీ ఫ్లోర్ లీడర్ మరియు 6వ వార్డు కౌన్సిలర్ శ్రీ గెంబలి శ్రీనివాసరావు, వైస్-చైర్మన్ శ్రీ చెలికాని మురళీ, బొబ్బిలి పట్టణం టీడీపీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కింతలి శ్రీదేవి, 5వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి వెలగాడ హైమావతి, టీడీపీ కౌన్సిలర్లు, వార్డు ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 21వ తేదీన మోడల్ స్కూల్ లో ప్రవేశ పరీక్ష.!

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ.!



మెరకముడిదాం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్. 2025- 2026 విద్యా సంవత్సరమునకు గాను మెర కముడిదాం మండలం గర్భాం మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశానికి సంబంధించిన ప్రవేశ పరీక్ష ను ఈనెల 21వ తేదీన నిర్వహించడం జరుగు తుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆరవ తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్షకు మొత్తం 260 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్సైట్ ది ద్వారా హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొని 21 వ తేదీన పరీక్షా సమయానికి 30 నిముషాలు ముందు స్కూల్ కి హాజరు కావాల్సిందిగా ప్రిన్సిపాల్ విద్యార్థులను కోరారు.పరీక్ష ఉదయం10 గంటల నుండి12 గంటల వరకు జరుగుతుందని తెలియ జేసారు. మరిన్ని వివరాలకు8985352561, 8317663269, 9492451110, 9492545150 ఫోన్ నబర్లకు సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

## పెంట గ్రామంలో శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణం:



బొబ్బిలి, ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:మండలంలోని పెంట గ్రామంలో సర్పంచ్ బొమ్మి విశాలాక్షి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి.ఈ మేరకు గ్రామంలో ని కార ణాల వీధిలో గత రెండు రోజులుగా ఈ రోడ్డు పనులు జరుగుతున్నాయని సర్పంచ్ ప్రతినిధి, మాజీ కో ఆపరేటివ్ సహకార సంఘం అద్యక్షులు బొమ్మి అప్పలనాయుడు తెలిపారు.సుమారు 110 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం గా జరుగుతుందని చెప్పారు.

## లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించిన జలజీవన్ మిషన్ (జెజెఎమ్) కేంద్ర బృందం

బాడంగి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:

మండలంలోని లక్ష్మీపురం గ్రామాన్ని శనివారం జలజీవన్ మిషన్ (జెజెఎమ్) ప్రోగ్రాం అమలును పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ వాష్ నిపుణుడు సుధీర్ కుమార్ భండారి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖకు చెందిన ఎస్.ఇ మేడం, డీఈఈ సార్, టీపీఐ టీమ్ లీడర్, డీడబ్ల్యూఎస్సీ కన్సల్టెంట్లు, ఏఈఈ, జి.పి సిబ్బంది, ఎస్‌బీఎం ఎంఆర్‌సి మరియు బాడంగి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొని లక్ష్మీపురం, ఎరుకులపాకలు గ్రామాల్లోని పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, జల జీవన్ మిషన్ పనులను వీధి వీధికి వెళ్లి పరిశీలించారుగ్రామంలో వి డబ్ల్యూ ఎస్ సి సభ్యులతో, ఎఫ్ టి కే సభ్యులతో మరియు గ్రామ ప్రజలతో చర్చలు జరిపి, జెజెఎమ్ ప్రోగ్రాం అమలు స్థితిని పరిశీలించడంతో పాటు గ్రామస్తులందరినీ అడిగి తెలుసుకున్నారు అందరూ సక్రియంగా పాల్గొనడం, గ్రామస్తుల సానుకూల స్పందన కేంద్ర బృందాన్ని ఆకట్టుకుంది వాష్ బృందం తమ సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు మాట్లాడుతూ గతంలో ఇంటింటికి కుళాయిలు లేక త్రాగునీటికి కటకటలడేవారిని ఉదయం సాయంత్రం పొలం పనులు ఇంటి పనులు మానేసి నీటి కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండి ఇబ్బందులు ఎదుర్కొన్నారని జె జె ఎమ్ పథకం అమలు ద్వారా గ్రామంలో త్రాగునీరు పుష్కలంగా లభిస్తుందని దీనివలన పొలంలో రైతులు పనులు పూర్తి చేసిన తర్వాతే ఇంటికి వస్తున్నారు అని నీటి కోసం కష్టాలు తీరాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి తదితరులు పాల్గొన్నారు



### పోషణ - పక్వాడ కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన



బొబ్బిలి, ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:

బొబ్బిలి పట్టణం పాతకోటలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఐసీడీఎస్ పీవో గారు ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ - పక్వాడ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లిగౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన చేతులమీదుగా వారికి పసుపు,కుంకుమ,చీర, గాజులు అందజేశారు. టీడీపీ మహిళా కౌన్సిలర్లు గర్భిణీలకు హారతినిచ్చి దీవించారు. అనంతరం, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల సిబ్బందితో మాట్లాడి పాఠశాల సమస్యలను గురించి, బోధన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున ఎటువంటి సహాయం కావాలన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి, టీడీపీ కౌన్సిలర్లు, కౌన్సిలర్ ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీలు, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశ్రీ వన రామయ్య కు ఘన శ్రద్ధాంజలి:



బొబ్బిలి, ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:

కోటిమొక్కలు నాటిన పద్మశ్రీ వన రామయ్య కి గ్రీన్ బెల్ట్ బొబ్బిలి ఆధ్వర్యంలో శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ శుక్రవారం కార్యక్రమం కోటి చెరువు గట్టు మీద ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం రమణ మూర్తి, జగన్నాధం, విజయగౌరీ, సత్యం నాయుడు, గొంగడా రామారావు, లక్ష్మణరావు, భాస్కరరావు, వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రోటరీ వ్యవస్థకులు

## పాల్ హరిస్ జయంతి

### రోటరీ జిల్లా అధ్యక్షులు జే సి రాజు.



బొబ్బిలి ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:సమాజంలో వివిధ వెనుకబడిన,అల్పాదాయా పేద వర్గాలవారికి సేవలు అందించి వారి జీవనోపాదులను అభివృద్ధిచేయటమే రోటరీ లక్ష్యమని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రాంగణం లో అంతర్జాతీయ రోటరీ సంస్థవ్యవస్థాపకులు పాల్ హరిస్ జయంతిని క్లబ్ అధ్యక్షులు యెస్ శ్రీనివాసన్ కార్యదర్శి సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్ హరిస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థను 1905 ఫిబ్రవరి 23 న అమెరికా దేశంలోని చికాగో లో ముగ్గురు వ్యక్తులతో పాల్ హరిస్ ప్రారంభించారని అన్నారు. రోటరీ సంస్థలో సభ్యులుగా ఉండటమే ప్రపంచ స్థాయి సంస్థలతో, ఐక్య రాజ్య సమితి తదితర సంస్థల భాగస్వామ్యంతో సామాజిక కార్యక్రమాలు, తల్లి ,బిడ్డల ఆరోగ్యం,విద్య, ప్రపంచ శాంతి,పోలియో నిర్మూలనం, నీరు, పరిశుభ్రత, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి ,యువతను అంతర్జాతీయ నాయకులుగా ఎదిగేందుకు శిక్షణా కార్యక్రమాలు, మహిళలకు ఉపాధి తదితర రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా కృషి చేస్తున్నదని అన్నారు. పోలియో రహిత ప్రపంచంగా చేయటంలో రోటరీ చేసిన, చేస్తున్నకృషి చిరస్మరణీయమని అన్నారు. బొబ్బిలి రోటరీ క్లబ్ 10 సంవత్సరాల కాలంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేసిందని భవిష్యత్లో మరిన్ని కార్యక్రామలు రోటరీ చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సంస్థలో విద్యార్థులకు, సిబ్బందికి పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ ఎలెక్ట్ కె వి శ్రీకాంత్ సుపెరడెంట్ అప్పలకొండ,ట్రైనింగ్ అధికారి యుగంధర్,డి.టి ఓ రాములప్ప డు, ప్రసాద్,త్రినాధ్, శేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### వాడ వాడ లా స్వర్ణాంధ్ర

## స్వచ్ఛంద్ర కార్యక్రమము ఎంపీడీఓ



లక్కవరపుకోట ఏప్రిల్ )మండలములోని ప్రతి గ్రామములో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్చంద్ర కార్యక్రమము నిర్వహించినట్లు ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు అన్ని గ్రామ పంచాయితీలలో ఈ చెక్ అనే థీమ్ తో స్వచ్చత కార్యక్రమాలు (స్వచ్చత ప్రతిజ్ఞ, ర్యాలీ, మానవహారం, ఈ వేస్ట్ వలన కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది అన్నారు మాస్ క్లీన్నెస్ డ్రైవ్ ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు కొట్యాడ లో జరిగిన పై కార్యక్రమములో ఎంపీడీఓ ఓ , మండల విస్తరణాదికారి కొట్యాడ గ్రామ సర్పంచ్ కొట్యాడ దేవి కొట్యాడ మహేష్ తదితరులుపాల్గొనడం జరిగింది

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



నెల్లిమర్ల, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:

పరిసరాలు పరిశుభ్రత అందరి బాధ్యత అని నెల్లిమర్ల నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో శనివారం స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలకు దూరంగా ఉంటారని సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి మురళి, ఎంపీడీఓ కె రామకృష్ణ రాజు, తహశీల్దార్ సుదర్శనరావు, ఈఓపీఆర్ డి శంకర్ జగన్నాథం, కార్యదర్శి లెంక తౌడు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాస్మోటాలజీ కోర్సు కు ప్రతిపాదనలు



నెల్లిమర్ల, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:సెంచూరియన్ విశ్వవి ద్యాలయంతో కలసి కాస్మోటాలజీ కోర్సు నిర్వహించేందుకు స్వస్థ సూచన సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ సి.ఇ.ఒ డాక్టర్ హరిత, డాక్టర్ హే మంత్ కుమార్, శ్యాం సుందర్ శనివారం ఛాన్సలర్ జివిఎస్ ఎన్ రాజు, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతిలతో ముచ్చటించారు. అనంతరంసెంచూరియన్ విశ్వవిద్యాలయంలో అమలు చేస్తొన్న కోర్సులు, ప్రయోగశాలలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలు గురించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎ. ఎస్. రాజా గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ సుగంధ, మేనేజర్ గీతా విశ్వనాధన్, సలహాదారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బొబ్బిలి ప్రభుత్వ సామాజిక

## ఆరోగ్య కేంద్రం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర



బొబ్బిలి, ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:బొబ్బిలి ఆసుపత్రి లో సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు ఆధ్వర్యంలో శని వారం స్వఛ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరడి లో ఏనుగులు భీబత్సం



కొత్తూరు ఏప్రిల్ 19(మేజర్ న్యూస్) మన్యం జిల్లా భామిని మండలం నేరడి గ్రామంలో ఏనుగులు భీబత్సం సృష్టించాయి.సరిభద్ర మిన్నారావు అనే రైతు పొలంలో గల వ్యవసాయ పంపు సెట్ కు బిగించిన మోటార్ ను ధ్వంశం చేసాయి.ఉదయం పొలానికి వెళ్లి చూసిన మిన్నారవు పంపు సెట్ పైపులు మోటార్ విరిచి చెల్లా చెదురుగా పడిఉండడం గమనించాడు. జరిగిన నష్టాన్ని చూసి ఆందోళన చెందిన ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నాలుగు రోజుల క్రితం బిల్లుమడ -సింగిడి నడక దారిన తిష్ట వేసిన ఏనుగులు దాడినుండి సింగిడి గ్రామానికి చెందిన దమన్ జోడి దామోదర పండిత సింటు అనేయువకుడు ప్రాణాలతో బయట పడడం విదితమే. వంశధార నదీ తీర ప్రాంత గ్రామాల్లో భీభత్సం సృష్టిస్తున్న ఏనుగుల విధ్వంశానికి ప్రజలు బేంబేలెత్తి పోతున్నారు. భామిని మండలం లో తిష్ట వేసిన ఏనుగులను శాశ్వతంగా తరలింపుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

## యం. పి. డి ఓ బాను ముర్తి, ఎమ్మార్వో కె. శ్రీను వాస్ మొక్కలు నాటిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు

మెంటాడ : - మేజర్ న్యూస్ :-

ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెంటాడ మండలం జి.టి.పేట గ్రామంలో సర్పంచ్ చౌక్కాకు పైడిరాజు అధ్యక్షతన యం.పి.డి.ఓ ఎం.బానుమూర్తి, తహసీల్దార్ కొరడ శ్రీనువాసు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ... ఈ రాష్ట్రం మనకేమిచ్చిందని కాదు మనం ఈ రాష్ట్రానికి ఏమి ఇచ్చాము అని ప్రతి ఒక్కరూ ఆలోచించి, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకి ప్రతి విద్యార్థి పాటుపడాలని తెలిపారు. యం.పి.డి.ఓ. ఎ.బానుమూర్తి మాట్లాడుతూ మన పరిసరాలతో పాటు చుట్టూ ఉండే పరిసరాలను సామాజిక బాధ్యతతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్ల, పరిశుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాలను సమాజంలోని ప్రజలందరికీ అందించాలని తెలిపారు. తర్వాత జి.టి.పేట గ్రామంలో విద్యార్థులతో కలిసి టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు చీపురు




చేతబట్టి పరిసరాలను శుభ్రపరిచారు. తర్వాత జామ ,సపోటా తదితర మొక్కలను విద్యార్థులతో కలిసి నాటారు. యం.ఆర్.ఓ కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వ్యర్థ పదార్థాలను వివిధ షాపులు ఇళ్ల నుంచి సేకరించి రీసైకిలింగ్ కి ఇవ్వాల్సిందిగా విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి సిద్దల లక్ష్మీ యం.ఇ.ఓ బి2శివాజీ వర్మ ఇ.ఓ.పి.ఆర్.డి విమల కుమారి. డాక్టర్ జి.కల్పన ఏ.ఓ గోకుల్ కృష్ణ పంచాయతీ కార్యదర్శి యల్.ముత్యాలునాయుడు మాజీ వైస్ సర్పంచ్ చౌక్కాకు సన్యాసి నాయుడు చౌక్కాకు సత్యం సిరిపురం తిరుపతి అంగన్వాడి టీచర్లు ఆశావర్కర్లు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం



నరసన్నపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ :

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ప్రతిపక్ష నాయకుడు, సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయమని, నియోజకవర్గ శ్రీశైన సంఘం నాయకులు, టీవీ చంద్రమోహన్ దేవ్ అన్నారు. శనివారం గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా స్థానిక జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలలో లచ్చన్న చిత్రపటానికి శ్రీశైన సంఘం నాయకులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం చంద్రమోహన్ దేవ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో, రాజకీయరంగంలో ఎనలేని సేవలు అందించిన లచ్చన్న ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కల్లుగీత సంఘం, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి, దుబ్బ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు గౌతు లచ్చన్న పేరు పెట్టాలని, లచ్చన్న జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైన సంఘం నాయకులు, దంత త్రినాధరావు, డొంకాన అసిరి నాయుడు, వంజల రామరాజు, కోల రాము, బతకల గోపి, సరిపల్లి మధు, డొంకాన మణి తదితరులు పాల్గొన్నారు.

## పరిశరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

-ఆర్డీవో రామ్మోహనరావు



రామభద్రపురం,మేజర్ న్యూస్ ఏప్రిల్ 19 గ్రామీణ ప్రాంతాల్లో పరిశరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు కోరారు. స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రతిజ్ఞా కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. పరిశరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణ నుంచి బొబ్బిలి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆకుల సులోచనారాణి, ఎంపీడీవో రత్నం, రామభద్రపురంమేజరు పంచాయతీ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, ఈవోపీఆర్డీ మరడ వెంకటరమణ, ఎంఈవో తిరుమల ప్రసాద్, రామభద్రపురం మేజరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## థియేటర్ యజమానులు
# విధిగా నిబంధనలు పాటించాలి



నెల్లిమర్ల, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:

థియేటర్ యజమానులు విధిగా నిబంధనలు పాటించాలని తహశీల్దార్ సుదర్శనరావు ఆదేశించారు. డిఆర్ఓ ఆదేశాల మేరకు నెల్లిమర్ల పట్టణంలోని సినిమా థియేటర్ ని శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు థియేటర్ లో ప్రేక్షకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుధ్యం సక్రమంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. తనిఖీలో ఆర్ఐ వేణుగోపాల్, విఆర్ఓ రెడ్డి గోవింద, విఆర్ ఎ సూరి పాల్గొన్నారు.

# రేపే మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష..



పోలాకి ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ : ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ ఆరువ తరగతి ప్రవేశ పరీక్ష 21వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈదులవలస మోడల్ స్కూల్ నందు నిర్వహించబడునని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. ఈదుల వలస మోడల్ పాఠశాల నందు ఆరవ తరగతి ప్రవేశం కొరకు నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు 344 మంది దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తుదారులందరికీ ఆన్లైన్ ద్వారా హాల్ టికెట్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని, డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు) తీసుకొని పరీక్షకు హాజరుకావాలని, హాల్ టికెట్ పై ఫోటో లేకపోతే రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని పరీక్షా కేంద్రానికి ఉదయం 9 గంటలు లోగా చేరుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## జేఈఈ మెయిన్స్లో ఆరికతోట విద్యార్థి ప్రతిభ



రామభద్రపురం, మేజర్ న్యూస్ ఏప్రిల్ 19 జాతీయ స్థాయిలో అత్యున్నత ఇంజనీరింగ్ కళాశాలలు, ఎన్ఐటీ, ఐఐటీలలో ప్రవేశాలకు సంబంధించి శనివారం విడుదల చేసిన జేఈఈ వె యిన్స్లో 2వ విడత పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని ఆరికతోట గ్రామానికి చెందిన జాగాన యోగీశ్వర్ మంచి ప్రతిభ కనబరిచాడు. 99.95 శాతం సాధించాడు. జాతీయ స్థాయి ఓబీసీ కేటగిరిలో 135వ ర్యాంకు, కామన్ కేటగిరిలో 853వ ర్యాకు సాధించి ఎంతో ప్రతిభ కనబరిచాడు. విద్యార్థి తండ్రి జాగాన సింహాచలం సాలూరులో ఉన్న ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేయగా తల్లి ఎర్రయ్యమ్మ, ఒక ప్రైవేటు స్కూల్లో టీచర్గా పనిచేస్తున్నారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన యోగీశ్వర్ను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, స్నేహిత లు అభినందించారు.

## వేసవి కాలంలో అగ్ని ప్రమాదలోతో అప్రమత్తంగా ఉండాలి ఫైర్ ఆఫీసర్ రామసూర్య రావు



రామభద్రపురం, ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ : వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాడంగి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఈ. రామసూర్యారావు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ వద్ద మాక్డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నికి ఆహుతవుతున్న గ్యాస్ సిలెండర్ను ఎలా ఆపాలో చేసి చూపించారు. అలాగే ఈ అగ్ని ప్రమాదాలపై వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే మహిళలు గ్యాస్పొయ్యి వంటచేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎల్పీజీ గ్యాస్ వాడకం అయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయాలని, మండుతున్న స్టవ్లో కిరోసిన్ వేయరాదని, వంటగదిలో డీజిల్, పెట్రోల్ అదనపు సిలెండర్లు ఉంచరాదని తెలిపారు. ఇంటి నిర్మాణాల్లో ఐఎస్ఐ మార్కు కలిగిన ఎలక్ట్రికల్ వైరింగ్ మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగితే ఎళ్లప్పుడు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణలో తీస ఎకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్వ సీహెచ్కి.రమణ, డీవోపీ అప్పలరాజు, ఫైర్మేన్లు సిద్దాబత్తుల రవికుమార్, రామారావు, బి. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ పురానికి త్రాగునీటి సరఫరా పునరుద్ధరణ



మండల ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు

రావికమతం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: మండలంలో చీమలపాడు పంచాయతీ అజయ్ పురం నికి శనివారం త్రాగునీటి సరఫరా పునరుద్దించామని ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగ ఏ ఇ భగవంతురావు లు తెలిపారు. 60 మంది జనాభా గల ఏజెన్సీ గ్రామానికి నాలుగు రోజుల క్రితం త్రాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఇటీవల వీచిన ఈదురు గాలులకు గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఫలితంగా త్రాగునీటి సరఫరా పథకం పడకేసింది. యుద్ధ ప్రాతిపదికన నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్దించడంతో గ్రామస్తులకు త్రాగునీరు అందుబాటులోకి వచ్చింది.

## సత్యవరంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ



పాయకరావుపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్.

మండలంలోని సత్యవరం గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ మహిళలు శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి,తోట నగేష్, కంకిపాటి వెంకటేశ్వరరావు,చింతకాయల రాంబాబు, బొంది కాశీ విశ్వనాథ్,చిక్కాల శ్రీను,ఏనుగుల చిన్న, కీర్తి సీతారాం,వడ్డాది వాసు,ఆచంట దొరబాబు, వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 9-00 గంటలకు అనకాపల్లిలోని ఏడి స్కూల్ బిల్డింగ్, ఫూల్ బాగ్ రోడ్డు నందు దాదాపు 15 పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు,7013342667, 9014770409 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు లో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు తెలియజేశారు.

## ఉచిత కోచింగ్ మెటీరియల్ పంపిణీ ..

గొలుగొండ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలోకృష్ణ దేవి పేట లో పోలీసువారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ సెంటర్ లో ఎస్సై తారకేశ్వరరావుప్రత్యేక చొరవతో విద్యార్థి విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇప్పించుటయే కాకుండా విద్యార్థులకు 300 %తీం%. విలువ చేసే పాలిటెక్నిక్ కోచింగ్ మెటీరియల్ ఉచితముగా పంపిణీ చేయడం జరిగినది విద్యార్థుల హర్షద్వానాలతో స్థానిక పోలీస్ సిబ్బంది వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

# లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్ లో అయ్యన్న స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

కె.కోటపాడు,ఏప్రిల్19 (మేజర్ న్యూస్)

విద్యాభ్యాసంలో ఉత్తమంగా చదివిన వారే పోటీ పరీక్షల్లో నెగ్గి అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారని తహసీల్దార్ డి.రమేష్ బాబు అన్నారు.స్థానిక అయ్యన్న స్కూల్లో లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్, ఐఐటి నీట్ ఫౌండేషన్ కోర్సెస్ మరియుసాట్( సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం ఆధ్వర్యంలో జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవంలో గోల్డ్ మెడల్స్, ప్రశంస పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్.కె. జి.నుండి టెన్త్ వరకూ చదువుతున్న విద్యార్థులు మెడల్స్, ప్రశంసా పత్రాలు సాధించడం అయ్యన్న విద్యా సంస్థల్లో ఉత్తమ విద్యా బోధనకు అద్దం పడుతోందన్నారు. ఈ గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను మిగతా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో అందుబాటులో ఫీజుల్లో ఉత్తమ విద్యాభోధన చేస్తున్న అయ్యన్న విద్యా సంస్థలను తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ రమేష్ బాబు అన్నారు. డాక్టర్ ఖాశీం మాట్లాడుతూ ఉత్తమ విద్యా భోదనతో అత్యుత్తమ ఫలితాల సాధనే మా లక్ష్యం అన్నారు.లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్ లో విజేత లైన నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి.విద్యార్దులు 49మందికి మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను, 6నుంచి 9వ తరగతికి చెందిన



విద్యార్థుల్లో ఐఐటీ నీట్ కాంపిటీషన్స్ లో ర్యాంక్ సాధించిన విద్యార్దులు ఐదుగురు విద్యార్థులకు, అలాగే సాట్ లో ర్యాంక్స్ సాధించిన 5నుండి 9తరగతులకు చెందిన 16మంది విద్యార్థులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను తహసీల్దార్ రమేష్ బాబు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నూర్జహాన్, ప్రిన్సిపాల్ సుమతి, ఉపాధ్యాయులు పద్మిని,శ్రావణి, మున్ని, స్వాతి, చంద్రకళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వి కె పి సి పి ఐ ఆర్ 2041 బృహత్తర ప్రణాళికను అమలు చెయ్యాలి

### వి కె పి సి పి ఐ ఆర్ వైస్ చైర్మన్ కె.ఎస్ విశ్వనాధన్



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: విశాఖపట్నం కాకినాడ పెట్రోకేమికల్ మరియు పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ్య పట్టణ అభివృద్ధి సంస్థ (వి కె పి సి పి ఐ ఆర్ ) 2041 బృహత్తర ప్రణాళిక ను సంబంధిత అధికారులు సమానవ్యం చేసుకొని అమలు చెయ్యాలని వి కె పి సి పి ఐ ఆర్ యు డి ఎ వైస్ చైర్మన్ కె ఎస్ విశ్వనాధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వి కె పి సి పి ఆర్ 2041 బృహత్తర ప్రణాళిక అవగాహనా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృహత్తర ప్రణాళిక ముఖ్యమైన సమస్యలు పరిశ్రమలు, రోడ్లు, పోర్టుల ను కలుపుతూ అభివృద్ధి చర్యలు కోసం కావాల్సిన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నివాసిత ప్రాంతాలు, నీటి వనరులు, ప్రభుత్వ భూమి వివరాలు లీ అసోసియేట్ సౌత్ ఏసియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి బృహత్తర ప్రణాళిక లో పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జహన్వి , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు, పి సి పి ఐ ఆర్ ప్రణాళిక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి శామ్యూల్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పై అవగాహన



అరకులోయ,ఏప్రిల్19,మేజర్ న్యూస్: అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పై ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది,ప్రజా ప్రతినిధులంతా సమైక్యంగా ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సంపూర్ణ కరమైన ఈ కార్యక్రమాన్ని అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని మూడో శనివారం ర్యాలీలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నారు.ఇందులో భాగంగా అరకులోయలో ఎంపీడీవో లవరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రపై అవగాహన కల్పించారు.స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ జోన్ చైర్మన్ ఎస్. దొన్నుదొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,ఈవోపీఆర్డి,పలు పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వియ్యాపు చిన్న జన్మదిన వేడుకలు



పరవాడ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా జన్మదిన వేడుకలు శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు పంచకర్ల ప్రసాద్ , గండి వంశీ లుమాట్లాడుతూ చిన్న అందరివాడు అని అన్నారు . శనివారం మండల టిడిపి అధ్యక్షులువియ్యపు చిన్నా జన్మదిన వేడుకలు మండల పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు సమక్షంలో నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలు కు ముఖ్య అతిథిలు గా లిపెందుర్తి నియోజవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల ప్రసాద్ మరియు పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి కుమారుడు గండి వంశి , మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల జగన్నాధ రావు , మాజీఎంపీపీ, మాసవరపు అప్పలనాయుడు ల సమక్షంలో కేక్ కటింగ్ చేసి సాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి టి ఎస్ డి కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగ నాయుకులు వచ్చి సాలువాతో పుష్పగుచ్చం అందచేశారు. ఈ పుట్టినరోజు వేడుకలలో సర్పంచులు సిరపురపు అప్పలనాయుడు , బొడ్డపు శ్రీనివాస్ కాసులు (జనసేన మండల పార్టీ అధ్యక్షులు), ఎంపీటీసీలు ఒమ్మి వెంకట్రావు, సూరాడ బంగార్రాజు, గొర్లి కనకరావు (మాజీ సర్పంచ్ ), బుగిడి గోవింద్ ( ఉమ్మడిజిల్లా జనసేన సెక్రటరీ) పైల వర్షలక్ష్మి (మండల మహిళా అధ్యక్షురాలు ), వియ్యపు లక్ష్మి, అప్పలనాయుడు (మాజీ సర్పంచ్ ), బొండా తాతరావు (మాజీ సర్పంచ్ ),ఇందల కొండల రావు బొండా సన్ని దేముడు (జిల్లా ఉపాధ్యక్షులు ), బంధం వెంకట రమణ (మాజీ సర్పంచ్ ), మడక రాజులు నాయుడు(మాజీ సర్పంచ్ ),పైల రామచంద్రరావు, జీవీఎంసీవార్డ్ జనసేన అధ్యక్షులు పిల్లా శివ,పావని తదితరులు పాల్గొన్నారు.

### అక్రమాలు బయటపడతాయానే
# గోశాలపై రాజకీయాలు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: వైసీపీ ఐదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలతో పందికొక్కులా మేసి ఎక్కడ వారు చేసిన పాపాలు బయట పడతాయోనని వైకాపా నాయకులు నటవిశ్వరూపం చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విమర్శించారు. టిటిడిలో గోశాలపై జరుగుతున్న వైకాపా ఆరోపణలపై గంటా నూకరాజు స్పందించారు. అక్కడ, ఇక్కడ అని కాకుండా సర్వం దోచుకొని గత ఐదేళ్ల ఎన్నో పాపాలను మూటకట్టుకున్న మీరు కూటమి ప్రభుత్వంపై, పవిత్ర టిటిడి పాలకమండలిపై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో గోశాలలు లేకుండానే దాణా కొనుగోలు చేసామని కోట్ల రూపాయలు మెక్కిన విషయం బయటకు వస్తుందనే భయంతోనే ఈ రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. పశువులకు నాశిరకం దాణా, నాశిరకం మందులు వాడిన ఘనత వైకాపా వారికే చెల్లుతుందని అన్నారు. నాశిరకం దాణా, మందులు వాడిన పాపానికి పదుల సంఖ్యలో గోవులు మరణిస్తే కనీసం విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారిని కూడా లోపలికి రాకుండా అడ్డుకున్న నాటి టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ విషయాలు ఎక్కడ బయటపడతాయోనని ముందుగా ప్లాన్ ప్రకారం నటవిశ్వరూపం చూపిస్తున్న మీకు ఎటువంటి అవార్డులు ఇవ్వాలో తెలియడం లేదని అన్నారు. వయసు పైబడిన గోవులు మరణిస్తే వాటిపై రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. సాక్ష్యాత్తు దేవుని ప్రీతిపరమైన లడ్డూలో కలిపిన నెయ్యి విషయంలో కూడా అక్రమాలు చేసిన ఘనత వైకాపా వారికే చెల్లిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని దేవాలయాలు ప్రక్షాళన చేస్తున్నారని అన్నారు. పూర్వవైభవం తీసుకొచ్చే పనిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని అన్నారు. మీరెన్ని నాటకాలు ఆడినా తప్పు చేసిన వారిని వదిలిపెట్టరని ఎంతటి వారికైనా శిక్ష పడదని గంటా నూకరాజు హెచ్చరించారు.

# అయ్యరక కు నామినేటెడ్ పదవులు కల్పించాలి

## - వినతి పత్రం అందజేసిన లెంక శ్రీరామ్



ఆరిలోవ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ జీవీఎంసీ, 12వ వార్డు, పెదగదిలి అయ్యరక సమన్వయకర్త లెంక శ్రీరామ్ ఆధ్వర్యంలో అయ్యరక సంక్షేమ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లెంక శ్రీరామ్ బృందం అయ్యరక వెనుకబడిన సామాజిక వర్గానికి రాజకీయ నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించేలా కూటమి ప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల రాజశేఖర్ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ఎటువంటి ఎదుగు బొదుగు లేకుండా అణగారిపోతున్న అయ్యరక సామాజిక వర్గాన్ని ప్రభుత్వం ఆదుకోనే లాగా ప్రయత్నం చేయాలి అని ఈ సామాజిక వర్గానికి రాజకీయ చెప్పుకోదగ్గ వారు ఇన్ని దశాబ్దాలు గడిచిన నేటికీ లేరు అనిరాజకీయపరమైన పదవులలోనూ మరియు నామినేటెడ్ పదవుల లోను ఈ యొక్క సామాజిక వర్గానికి నియోజకవర్గ మొదలుకోని నుండి రాష్ట్రస్థాయి వరకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అయ్యరక కులస్తులు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో చెప్పుకోదగ్గ మార్పు ఎన్ని దశాబ్దాలు గడిచిన లేకపోవడంతో సమాజంలో అయ్యరక సామాజిక వర్గంలో ఎదగాలంటె ఇంకా ఎంత కాలం పడుతుందో కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి అయ్యరక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీతో కూడిన కమిటీని ప్రకటించాలని, నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నామినేటెడ్ పదవులలో అయ్యరక సామాజిక వర్గానికి ప్రాధాన్యత నివ్వాలని జాతీయ ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లెంక అర్జున్ , లెంక మహాలక్ష్మి పాత్రుడు, లెంక సోమన్న పాత్రుడు, లెంక వెంకట రమణ, లెంక నారాయణ రావు ప్రాంతీయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఘట్కా పోటీలలో పాల్గొంటున్న ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు



ఆనందపురం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్

ఈ నెల 24 నుండి 26 వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి ఘట్కా పోటీలలో ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ నుండి 9 మంది విద్యార్థులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున మన విశాఖపట్నం జిల్లా నుండి ఎంపిక అవడం జరిగింది. వారు ఈ రోజు ఢిల్లీ వెళ్ళటానికి బయలుదేరుతున్న సందర్భం గా శ్రీ వెంకట్ విద్యా పీఠ్ చైర్మన్ శ్రీ రొంగలి వెంకటేశ్వర రావు గారు, ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ ఘట్కా కోచ్ శ్రీ లెంక అప్పల రాము , టీమ్ మేనేజర్ గవర ఈశ్వరరావు ఎంపికైన స్టూడెంట్స్ ను అభినందించారు. శ్రీ వెంకట్ విద్యాపీఠ్ చైర్మన్ శ్రీ రొంగలి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎంపికైన స్టూడెంట్స్ జాతీయస్థాయి ఘట్కా పోటీలలో పాల్గొని విజయం సాధించి మన రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఏ ఎల్ పురం లో పాస్టర్ల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ




గొలుగొండ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్

గొలుగొండ మండలం లో గొలుగొండ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ అంతోని రాజ్, పాస్టర్ నతానియల్, పాస్టర్ టైటస్, పాస్టర్ యోహాను మరియు గొలుగొండ మండల అన్ని సంఘాల పాస్టర్ల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఏ ఎల్ పురం గ్రామం నుంచి పాత కే.డీ.పేట గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గొలుగొండ మండల పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఏ.యల్. పురం మేజర్ పంచాయతీ సర్పంచ్ మరియు అనకాపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి లోచల సుజాత హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు వారు తెలియ పరచినట్లు ప్రజలందరూ శాంతి సమాధానం,క్షమాపణ గుణం కలిగి ఉండాలని ఆమె తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలంలోని వివిధ సంఘాల కాపరులు మరియు సంఘస్తులు హాజరై ర్యాలీని విజయవంతం చేశారు అనంతరం పాత కే.డి పేట చర్చిలో ప్రేమ విందును ఏర్పాటు చేయడం జరిగినది.

## నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల
# గుట్టురట్టు చేస్తాం:ఎమ్మెల్యే



అరకులోయ,ఏప్రిల్ 19,మేజర్ న్యూస్:

నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల గుట్టు రట్టు చేయనున్నట్టు అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం చెప్పారు. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస గ్రామ సచివాలయాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో గిరిజనులుగా చలామణి అవుతున్న వారి భరతం పడతామన్నారు. అంతర్రాష్ట్రం ఒడిస్సా నుంచి అరకులోయకు వలస వచ్చిన కొంతమంది ఇక్కడ నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు సంపాదించుకొని స్థానిక గిరిజనులకు అన్యాయం చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. బతుకు తెరువు కోసం ఒడిస్సా రాష్ట్రం నుంచి అరకులోయకు తరలివచ్చి పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోగల సంతోష్ నగర్ లో తిష్ట వేసిన ఒడిస్సా వాసులు నకిలీ గిరిజనులన్నారు. నకిలీ గిరిజనుల ఆట కట్టించేందుకు అవసరమైన వివరాలు సేకరిస్తున్నట్టు ఆయన చెప్పారు. సంతోష్ నగర్ లో గుట్టుచప్పుడు కాకుండా పక్కా భవనాలు నిర్మించి భార్య బిడ్డలతో జీవిస్తున్న వారి వివరాలు అందజేయాలని పద్మాపురం మేజర్ పంచాయతీ,ఎండపల్లివలస గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించినట్టు ఆయన తెలిపారు. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఇక్కడ మకాం పెట్టి గిరిజనులుగా చలామణి అవుతున్న వారి వివరాలను త్వరితగతిన అందజేయాలని ఆదేశించామన్నారు. నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన ఒడిస్సా వాసులు ప్రభుత్వ రాయితీలు పొందుతున్నట్టు తెలిసిందని ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం చెప్పారు. అనంతరం ఎండపల్లివలస ఏపీ ఆర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించిన ఆయన విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు సరఫరా చేయాలని పాఠశాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### డెంటల్ క్యాబిటీస్ ఉన్న
# విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్



భీమునిపట్నం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హై స్కూల్ నందు అన్ని డెంటల్ కాలేజ్ హౌస్ సర్జన్ స్టూడెంట్స్ సిక్స్ టు టెన్త్ చదువుతున్న విద్యార్థులకు దంతా సంరక్షణ గురించి మరియు డెంటల్ క్యాబిటీస్ ఉన్న విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ చేయడం జరిగింది. సుమారు 46 మంది విద్యార్థులు డెంటల్ ప్రాబ్లమ్స్ తో బాధపడుతున్నట్లుగా ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో గుర్తించడం జరిగింది. వారికి తదుపరి చికిత్స నిమిత్తం మంగళవారం రోజు అనగా 22 ఏప్రిల్ 25 సంవత్సరాలు డెంటల్ కాలేజ్ నందు వాళ్ల పేరెంట్స్ అంగీకారంతో ఫాదర్ ఇన్వెస్టిగేషన్ చేయడం జరుగుతుందని టీమ్ ఆఫ్ డాక్టర్స్ ఎవరైతే స్క్రీనింగ్ టెస్ట్ చేశారో వాళ్లు తెలియజేయడం జరిగింది ఇందులో పాల్గొన్న వాళ్లు డాక్టర్ జె.మోనిష, డా. జి. అనూష, డాక్టర్ జె. మౌక్తిక, డాక్టర్ సిరి, డాక్టర్ జి . పి. మహేశ్వరి డాక్టర్ కే. యువన సౌమ్య పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సందర్శించడం సందర్శించడానికి శివరాణి ఎంఈఓ 2 జయప్రద మేడం అలాగే స్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతిని తిరుమల శ్రీదేవి మరియు పాఠశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు గుండెల్లో నా స్థానం సుస్థిరం

**- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ భావోద్వేగం**

**ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వమే అధికారకంగా నిర్వహించాలి**



సూర్య ప్రతినిధి, విశాఖపట్నం :

తెలుగు శక్తి ఆధ్వర్యంలో ముందస్తుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ నేతృత్వంలో హెూటల్ దసపల్లా వేదికగా శనివారం ఉదయం ఈ కార్యక్రమం కొనసాగింది. చంద్రబాబుకు 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. మంచి పరిపాలన దక్షతను కలిగి ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలనను అందించగల సమర్థత నారా చంద్రబాబు నాయుడు కు మాత్రమే ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనే ఆకాంక్ష కేవలం తనది మాత్రమే కాదని.. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు వారందరి మనోవాంఛ అని బి.వి.రామ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తాను ఏనాడూ పదవుల కోసం ఆశించలేదని.. ఏ పదవి లేకపోయినప్పటికీ గత వైసిపి ప్రజా కంటక పాలనను వ్యతిరేకిస్తూ ప్రజల తరపున పోరాటం చేశానని తెలిపారు. చంద్రబాబు గుండెల్లో తనకు కల్పించిన స్థానం కన్నా మరి ఏ పదవీ ముఖ్యం కాదన్నారు. ఒక పరిపాలనా దక్షుడి గుండెల్లో స్థానం కన్నా విలువైన పదవి ఏమైనా ఉంటుందా? అని రామ్ ప్రశ్నించారు. అందుకే చంద్రబాబు పై పూర్తిస్థాయి అభిమానంతో ముందస్తుగానే జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నానని తెలిపారుగవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ.. బి.వి.రామ్ తనకు గడచిన పది సంవత్సరాలుగా తెలుసునన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా పోరాటం చేస్తారని తెలిపారు. ముఖ్యంగా గత వైసీపీ పాలనను బి.వి.రామ్ తనదైన శైలి లో ఎండగట్టారన్నారు.జీవీఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని ఒకరోజు ముందుగానే బి.వి.రామ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఏది ఏమైనా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ కూడా తనదైన ముద్ర బి.వి.రామ్ వేస్తారని పేర్కొన్నారుచంద్రబాబు జన్మదిన వేడుకలు కార్యక్రమంలో వేగి రాధాకృష్ణ, బి.దన్వి, దువ్వాడ లక్ష్మీ భార్గవి, జి.వీరభద్రరావు, యు.కుర్మారావు, పులి వెంకటరెడ్డి, ఆర్.వి.వి.సత్యనారాయణ, పీ.వీ.వసంతరావు, గొంప ధర్మారావు అధిక సంఖ్యలో యువత, మహిళలు పాల్గొన్నారు

## విశాఖ మేయర్ కూటమి పరం కావడానికి చక్రం తిప్పిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 19 ,మేజర్ న్యూస్ :

జీవీఎంసీ మేయర్ పీఠం గెలుచుకునేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ సాధించడం కోసం మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేసిన కృషి శనివారం మేయర్ పీఠంపై కూటమినేతలు కూర్చునే అవకాశం కల్పించింది.చక్రం తిప్పిన కొణతాల. శనివారం ఉదయం జరిగినమేయర్ అవిశ్వాస తీర్మానంలో ఒక్క ఓటు తగ్గడంతో కంగారు పడ్డ కూటమి నేతలు .తాము తీసుకువెళ్లిన కార్పొరేటర్ లో మలేషియా క్యాంప్ లో ఒక కార్పేరేటర్ కనిపించకుండా పోవడంతో కూటమి నేతలు ఆందోళన చెందారు దీంతో శుక్రవారం రాత్రి విషయం తెలిసిన వెంటనే రంగంలో దిగిన కొణతాల తన అనుచరుడు అయిన నాగిరెడ్డి కుమారుడు వంశీని కలిసి, తనపై వస్తున్న వత్తిడి విషయం తెలిపి జీవీఎంసీలో ఇకపై వంశీకి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు .అనంతరం వంశీకి జనసేన కండువా కప్పి స్వయం గా జీవీఎంసీ కౌన్సిల్ హాల్ కు వంశీని ఓటింగ్ కి తీసుకెళ్లడం తో ఆ ఒక్క ఓటుతో అవిశ్వాస తీర్మానం గెలిచింది. విశాఖపట్నం మేయర్ ఎన్నికలలో కూటమి గెలవడంతో దాని గురించి కష్టపడిన కొణతాలను పలువురు అభినందిస్తున్నారు.

## అక్షయ తృతీయ ప్రత్యేక ఆఫర్లతో కీర్తి లాల్

విశాఖపట్నం, మేజర్ న్యూస్ 19 ఏప్రిల్ : -భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్, ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని ఇప్పటి నుండి అక్షయ తృతీయ వరకు, వినియోగదారులు రూ. సంపత్ వినాయక ఆలయం సమీపంలోని వైజాగ్ షోరూమ్లో అద్భుతమైన వజ్రాల ఆభరణాలపై క్యారెట్ కు రూ. 20,000 తగ్గింపు ఉంటుందని మీడియా ప్రతినిధి తెలిపారు.ఈ సందర్భంగా సూరజ్ శాంతకుమార్, బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్, కీర్తిలాల్స్ మాట్లాడుతూ "అక్షయ తృతీయ కొత్త ఆరంభాలకు, ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయకమైన రోజుగా పరిగణించబడుతుందని. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు, కీర్తిలాల్స్ వద్ద మా అత్యుత్తమ సహజ వజ్రాల సేకరణలపై సాటిలేని పొదుపులను అందించేందుకు మేము సంతోషిస్తున్నాము" అని సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రతి ఆభరణంతో నాణ్యత, హస్తకళ, మరియు విలువను వినియోగదారులకు అందించాలన్నదే మా కట్టుబాటు. ఈ పండుగ సీజన్లో మా ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించగలగడం మాకు గర్వకారణంగా ఉందన్నారు.ఈ ప్రత్యేక ఆఫర్ అన్ని కీర్తిలాల్స్ స్టోర్లలో వారి అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉందన్నారు.

## పరవాడలో పగటిపూట దొంగతనం చేసిన దొంగ అరెస్ట్ చోరీ సొత్తు స్వాధీనం



పరవాడ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: గత మంగళవారం పరవాడలో పట్టపగలు జరిగిన ఇంటి దొంగతనంలో దొంగను పట్టుకున్నామని చోరీ సోత్తు కూడా రికవరీ చేశామని డిఎస్పి విష్ణుస్వరూప్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి విష్ణు స్వరూప్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల మధ్య పరవాడ సంతబైలు వద్ద జరిగిన ఇంటి దొంగతనం చేసిన అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేటకు చెందిన జగ్గప్పారావ్ అలియాస్ సంతోష్ అరెస్ట్ చేశామని తెలిపారు. చోరీచేసిన బంగారం, వెండి వస్తువుల తో పాటు 3200 రూపాయల నగదును రికవరీ చేసామని అన్నారు. కేసు ను తొందరగా చేదించిన సీఐ మల్లికార్జునరావును ,ఎస్ఐలు కృష్ణారావు, మహాలక్ష్మి, ఏఎస్ఐ బివై నాయుడు, హెడ్ కానిస్టేబుల్ సంతోష్, కానిస్టేబుళ్లు నాయుడు, నాగేంద్ర లను అభినందించారు.

## సీనియర్ జర్నలిస్ట్ మండల శ్రీనివాసరావు మృతి.



మెంటాడ: - మేజర్ న్యూస్ :-మెంటాడ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండల శ్రీనివాసరావు మృతి ని పట్ల మెంటాడ గ్రామస్తులతోపాటు పలువురు మీడియా మిత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మండల శ్రీనివాసరావు ఆంధ్రభూమి, సూర్య దినపత్రిక పలు పత్రికల్లో పనిచేశారు. మృతుడు శ్రీనివాసరావుకు భార్యతో పాటు కుమార్తె, నలుగురు అన్నదమ్ములు ఉన్నారు. శ్రీనివాసరావు కొంతకాలంగా అనారోగ్యతో మహారాజ్ ప్రభుత్వఆసుపత్రిలో వైద్యంపొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. శ్రీనివాసరావు మృతి చెందిన సంఘటనను పలువురు మీడియా మిత్రులు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీనివాసరావు మృతి చెందడంతో ఆయన స్వగ్రామమైన మెంటాడలో విషాదశాయులు అలుముకున్నాయి. షుగర్ నియంత్రణకు కొంసం వైద్యులు చూసిన మేరకు విజయనగరం ఎమ్.ఆర్.ప్రభత్వ ఆస్పత్రిలో సుమారు నెలరోజులపాటు చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, పత్రికా సోదరులకు తీరని లోటని పలువురు గ్రామస్తులతోపాటు మీడియా మిత్రులు ఆయన మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రాకార్యక్రమం




గొలుగొండ ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ గొలుగొండ మండలం లోని అన్నీ గ్రామ పంచాయతీ లో ప్రభుత్వం ఆదేశాల మేరకు నెలలో మూడో శనివారం ఈవేస్ట్ ను సేకరించారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎండిఓ పంచాయతీ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో ఇంటింటి తిరిగి పనికిరాని వృధాగా పడి ఉన్న మొబైల్ ఫ్రిడ్ టీవీలు లాప్టాప్ లు బలుపులు తదితర ఎలక్ట్రికల్ వస్తువులు భూమిలో కలవడం వల్ల భూగర్భాజలాలు కలుషితూమయ్యే ప్రమాదం ఉందని పరిశోధనలో తేటతెల్లమైనదని అధికారులు గ్రామస్తులకు తెలియపరిచారు కనుక పనికిరాని ఎలక్ట్రికల్ వ్యర్థాలను పంచాయతీకి తరలించాలని సూచించారు మండలంలోని అన్ని పంచాయతీల నుంచి ఈ విధంగా వచ్చిన ఎలక్ట్రికల్ వ్యర్థాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రీసైక్లింగ్ పంపుతామని వివరించారు మరియు మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామం నందు వేస్ట్ కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది కావున మండలంలో స్పెషలాఫీసర్ ఎంపీడీవో మండల స్థాయి అధికారులు అన్ని గ్రామ ల సర్పంచులు ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు

## ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన పినబోయిన లోవ.



వి మాడుగుల మేజర్ న్యూస్. మాడుగుల మండలం జాలం పల్లి గ్రామపంచాయతీ లో జాలం పల్లి గ్రామంలో శు క్రవారం సాయంత్రం సుమారుగా మూడు గంటల ప్రాంతంలో పినబోయిన లోవ 38 ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు యాదవ కులానికి చెందినట్లు కుటుంబంలో మనస్పర్థలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో దీనితో లావ మద్యం నికి బానిసై శుక్రవారం సాయంత్రం తమ పగల వద్ద ఉరి వేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు దీనిపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలను
# దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా:



బొబ్బిలి, ఏప్రిల్ 19: మేజర్ న్యూస్:
రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసి, ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు.ఈ సంకల్పంలో భాగంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన) శనివారం బొబ్బిలి పట్టణంలో ఉన్న ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలను తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.ఉదయం ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బందితో కలిసి స్కూల్ ను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అలాగే రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థులు కూడా ఎమ్మెల్యే బేబినాయన తో పాటు సందర్శనలో పాల్గొని పాఠశాల అభివృద్ధి తాము కూడా ప్రభుత్వంతో పాటు సహకరిస్తామని చెప్పారు. అందుకు గౌరవ ఎమ్మెల్యే వారిని అభినందిస్తూ, అందరం కలిసికట్టుగా మన రెసిడెన్షియల్ పాఠశాలను అభివృద్ధి చేసుకుందామని ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందేలా తాను కృషి చేస్తానని చెప్పారు. అలాగే తన సొంత నిధులను కూడా వెచ్చించి విద్యార్థులకు మంచి సదుపాయాలు కల్పించి, వారు ఉన్నత స్థాయికి ఎదగడానికి అవసరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కై అందరూ కృషి చేయాలి
## జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్.

అనకాపల్లి ప్రతినిధి(చోడవరం) ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:
పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవనాన్ని సాగించేందుకు అవసరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాల వారికి అందించాలని జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్. అన్నారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చోడవరంలో గ్రామపంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కె.ఎస్.ఎన్ రాజు, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు, విద్యార్థులతో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి యూనియన్ బ్యాంక్ జంక్షన్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం మరియు తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై నినదిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం యూనియన్ బ్యాంక్ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. మానవహారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్. మాట్లాడుతూ స్వచ్ఛంద్ర కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతో ప్రతీ నెలలో మూడవ శనివారం ఒక థీం తో కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రోజు థీం " ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడం". ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదమని కావున గ్రామంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జాగ్రత్తగా సేకరించి శాస్త్రీయంగా వాటిని



నిర్వీర్యం చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో (కియోస్క్) అందజేయాలని తెలిపారు.ఇదే స్ఫూర్తిని గ్రామస్తులు కొనసాగించి గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలని. స్వచ్ఛత కార్యక్రమాలలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని తెలిపారు. శుభ్రతపై విద్యార్థులకు చిన్నతనం నుండే అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ఈ వేస్ట్ కలెక్షన్ స్టోరేజ్ కియోస్క్ ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి, శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.రాజు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు జిల్లా గృహనిర్మాణ అధికారి బి.శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి కె రాజేశ్వరి, ఎంపీడీఓ పి.ఆంజినేయులు, తహసీల్దార్ ఎ.రామారావు, సచివాలయ సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: డి ఎల్ డి ఓ




చీపురుపల్లి ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: ప్లాస్టిక్, ఎలక్ట్రికల్ వ్యర్థాలను నివారిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని డి ఎల్ డి ఓ హేమ సుందర్ రావు అన్నారు. చీపురుపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద " స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీతో పాటు ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ప్రత్యేకించి ప్లాస్టిక్ కవర్లను ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలను నివారించాలని నినాదాలు చేశారు. ప్లాస్టిక్ కన్నా కాటన్ మిన్న అంటూ పలువురికి అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఈరోజు కార్యక్రమం లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల బారినుంచి పర్యావరణాన్ని కాపాడుకోవటంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడం పై ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి డెమో నిర్వహించి చూపించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ .రాజారావు, ఎంపీడీవో ఇప్పలవలస సురేష్, పంచాయతీ కార్యదర్శి వై ఝాన్సీ రాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ వేణుగోపాలరావు, పంచాయతీ సూపర్వైజర్ ఎన్ రామ్మోహన్ రావు, గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సన్మార్గంలో జీవించకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**



విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:
జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు మరియు ఇతర బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు ఏప్రిల్ 19న జిల్లాలోనిఆయా పోలీసు స్టేషన్లకు పిలిచి, మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు, ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా పెట్టాలని అధికార్లును జిల్లా ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్ల దురుసుగాఉంటూ, మళ్ళీ నేరంకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా వారి ప్రవర్తన ఉన్నట్లయితే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని,వారిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేర ప్రవృత్తిని విడనాడకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. అదే విధంగా వివిధ బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను వారు నివాసం ఉంటున్న పరిధిలో పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులు, ఎక్కడ పని చేస్తున్నదన్న విషయాలపై ఆరాతీయాలన్నారు. బిసి షీట్లు కలిగిన వ్యక్తులకు లేటెస్ట్ ఫోటోలు తీసి, హిస్టరీ షీట్లులో పొందుపర్చాలని, వారి వివరాలనుఫోటోలను సిసిటిఎన్ఎస్ లో నిక్షిప్తం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారుజిల్లా ఎస్పీగారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని బిసిలను, రౌడీలనస్టేషనుకు పిలిచి, వారి నేర ప్రవర్తన, జీవనోపాధి, చేస్తున్న వృత్తులు గురించి ఆరా తీసి, రికార్డుల్లో వివరాలను నమోదు చేసారుహిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల కౌన్సిలింగ్ ప్రక్రియను సంబంధిత డీఎస్పీలు, సిఐలు పర్యవేక్షించారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంద్ర
# నిర్వహించిన అధికారులు సిబ్బంది



లక్కవరపుకోట ఏప్రిల్ ) మండలములోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అధికా రులు నిర్వహించారు ఎల్ కోట పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యములో సిబ్బంది స్టేషన్ పరిసరాలను శుభ్రపర్చారు మొక్కలను నాటారు తడి చెత్త పొడి చెత్త డబ్బాలను స్టేషన్ లో ఏర్పాటు చేసారు తహసీల్దార్ కార్యాలయములో తహసీల్దార్ ప్రసాద్ రావు ఆధ్వర్యములో కార్యాలయమును పరిశుభ్రము చేసారు తహసీల్దార్ ప్రసాదరావు స్వయంగా సీలింగ్ దుమ్ము దులిపారు ఆఫీస్ పరిసరాలను లోపల బయట శుభ్రపరిచారు ఈ కార్యక్రమం లో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు పరిసరాలు పరిసుభ్రంగా వుంచితే క్రిమి కీటకాదులు దరి చేరవు అని ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుంది అన్నారు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

## సర్దార్ గౌతు లచ్చన్న కు నివాళులర్పించిన నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్రీమతి గొండు స్వాతి శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్అంబేద్కర్ జంక్షన్ దే ఎన్ నైట్ కూడలి వద్ద స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్రీమతి గొండు స్వాతి శంకర్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

## పోషణ పక్వాడ పై అవగాహన పెంచాలి.



దత్తిరాజేరు (మేజర్ న్యూస్): పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారం పై అవగాహన మరింత పెంచాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలోశనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐ సి డి ఎస్. పి ఓ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు, చిన్నారులకు, పోషకాహారం వినియోగించేలా ముఖ్యంగా చిరుధాన్యాలు వినియోగంతో కలిగే ప్రయోజనాలు పై విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. చిరుధాన్యాలైన రాగులు ,సజ్జలు ,కొర్రలు, అండ్రు కొర్రలు, అరికెలు సామెలు,ఊదలు మొదలైన వాటిలో ఐరన్ ,పిండి పదార్థాలతో పాటు అధికమైన పోషకాలు లభిస్తాయని మహిళలు తప్పనిసరిగా వినియోగించి ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ సతీష్ తెలిపారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి వాణిశ్రీ, సూపర్వైజర్లు శకుంతల,

# ఇది కోతల ప్రభుత్వం,చేతల ప్రభుత్వం కాదు

### విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైసీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు.



విజయనగరం టౌన్, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్క కొత్త పింఛన్ కూడా ఇవ్వకపోగా ఉన్న పింఛన్లలో ప్రతినెలా కోతలు విధిస్తూ ఉన్నారనీ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైసీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం తన ఆఫీసు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లాకు సంబంధించి చూస్తే ప్రతినెల 1200 నుండి 1300 వరకు పింఛన్లు తగ్గిస్తూ ఉన్నారనీఉపాధి హామీ పథకం విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నిరోధించడానికి అప్పట్లో కేంద్ర ప్రభుత్వం యూపీఏ హయాంలో చేపట్టిన కార్యక్రమం ఇదనీ, ప్రతి కూలీకి కనీస వేతనం 300 రూపాయలతో 100 రోజుల పని దినాలు కల్పించాలన్నది దీని లక్ష్యం అప్పట్లో ప్రతి వారం లేదా రెండవ వారంలో వేతనాలు క్రమం తప్పకుండా ఇచ్చేవాళ్ళమన్నారు.ఇప్పటికి జిల్లాలో 12 నుండి 13 వారాలు కావస్తున్నా కూలీలకు వేతనాలు ఇచ్చే దిక్కులేదనీ దీనిపై జిల్లా సర్వసభ్య సమావేశంలో జిల్లాకు చెందిన కూటమి ప్రజాప్రతినిధులను మేము ప్రతిసారి అడుగుతూనే ఉన్నామన్నారు. కానీ వారి నుండి సరైన సమాధానం రావడం లేదు వారు కనీసం సమావేశాలకు కూడా పూర్తిస్థాయిలో హాజరుకావడం లేదన్నారు. ఇక మత్స్యకార భరోసా విషయానికి వస్తే మా వైసీపీ పాలనలో 10 వేల రూపాయలు చొప్పున క్రమం తప్పకుండా అందించడం జరిగిందనీ ఎన్నికల ముందు కూటమి నేతలు వైసిపి కన్నా రెట్టింపు అంటే 20,000 ఇస్తామని చెప్పారన్నారు విజయనగరం జిల్లాలో 3, 790 మంది మత్స్యకారులు ఉన్నారవారికి గత ఏడాది ఇవ్వాల్సిన 20వేల రూపాయలు ఇవ్వలేదనీ ఈ ఏడాదికి సంబంధించి ఎప్పుడు ఇస్తారో తెలియదన్నారు. రెండేళ్లకు కలిపి 40 వేల చొప్పున ప్రతి మత్స్యకారుడికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారునాడు వైసిపి పాలనలో నాడు నేడు అనే కార్యక్రమం ద్వారా బడులను బాగు చేశాం,విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చాం , విద్యార్థుల చదువులకు కావలసిన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాం,అందుకే నేడు ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థులు చక్కగా ఇంగ్లీషులో మాట్లాడుతున్నారన్నారనీ అత్యున్నత మార్పులు తెచ్చుకుంటున్నారన్నారఇది గత జగన్ ప్రభుత్వం చేసిన సంస్కరణల ఫలితమే అని మేము గర్వంగా చెబుతున్నాం అని మీడియా సమావేశం లో తెలిపారు

## అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం సాధ్యం



విజయనగరం టౌన్, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:జీవితంలో ఎదిగేందుకు ఆంగ్ల భాష దోహదపడినా అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం సాధ్యమని విజయనగరం ఫోర్ట్ క్యాంపస్‌లో గల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి ఎస్ ఎన్ రాజు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వదినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు శనివారం ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మాతృభాషపై పట్టుసాధిస్తే మరి ఏ ఇతర భాషలనైనా సులువుగా నేర్చుకోవచ్చునని అన్నారు. సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలకు పుస్తకాలను, పతకాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో డిమ్స్ కంప్యూటర్స్ రాజు, సమితి ఉపాధ్యక్షులు కాగుపాటి నారాయణమూర్తి, సలహాదారు సుభద్రా దేవి, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కె ఎస్ ఎన్ మూర్తి, కె హరికృష్ణ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## 10 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.



పలాస,ఏప్రిల్ 19,మేజర్ న్యూస్.

అక్రమంగా తరలిస్తున్న 10 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.ఈ మేరకు శనివారం రాత్రి కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు వివరాలను వెల్లడించారు.ఒడిశా రాష్ట్రం ఉదయగిరి గ్రామానికి చెందిన తపన్ బెబర్త మరియు మననిత సింగ్ ఇద్దరు ప్రక్కప్రక్క గ్రామాలవారు అని ఇద్దరూ క్రికెట్ ఆడుతూ స్నేహితులైయ్యారని చెప్పారు. వీరికి చెడు వ్యాసనాలవలన డబ్బులు అవసరం అయి అప్పుడప్పుడు గంజాయిని హైదరాబాదు,చెన్నై పార్టీలకు అందిస్తుంటారని అన్నారు.ఇలా ఉండగా వీరు క్రికెట్ గ్రౌండ్ వద్ద ఉండగా గుర్తు తెలియని వ్యక్తి హైదరాబాదుకు గంజాయి తీసుకు వెళ్తే 10 వేలు రూపాయిలు ఇస్తామని చెప్పి తపన్ బెబర్త మరియు మననిత సింగ్ లను అతనితో పాటు పర్లాఖిమిడి తీసుకువెళ్ళారని తెలిపారు.అక్కడికి ఇంకో వ్యక్తి వచ్చి మెరూన్ కలర్ బ్యాగ్ తో 10 కేజి ల గంజాయి ఇచ్చి దానితో పాటు ఒక రెడ్ కలర్ టోపీ ని ఇచ్చి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ లో వెళ్ళిన తర్వాత,టికెట్ కౌంటర్ వద్ద వారు ఇచ్చిన టోపీ ని పెట్టుకొని బ్యాగ్ తో నిలబడితే అక్కడికి ఒక వ్యక్తి వచ్చి గంజాయి బ్యాగ్ ను తీసుకొని డబ్బులు ఇస్తాడని చెప్పగా మేనియా సింగ్ యొక్క మోటార్ సైకిల్ పై తపన్ బెబర్తా,మనితా సింగ్ లు పలాస రైల్వే స్టేషన్ వద్దకు గంజాయిబ్యాగ్ ను తీసుకొని వస్తుండగా పోలీసులుకు పట్టుబడ్డారని చెప్పారు.వీరు గతం లో 2023 వ సంవత్సరంలో కూడా గంజాయి ని హైదరాబాద్ తీసుకువెళ్లారని, వారి గ్రామము నుండి మోటార్ సైకిల్ పై పలాస వస్తుండగా పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పై ఇరువురు చూసి, బయపడి పలాస ఆర్టీసీ బస్ స్టాండ్ లో మూడు కిలోల గంజాయి బ్యాగ్ ను పడేసి వెళ్లిపోయారని చెప్పారు. అప్పుడు కూడా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనట్లు చెప్పారు.సమావేశంలో కాశీబుగ్గ సిఐ సూర్య నారాయణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఆదర్శనీయులు కృష్ణమూర్తి



ఆరిలోవ, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్

సిపిఎం ఆరిలోవ సీనియర్ నాయకులు వి కృష్ణ మూర్తి ఆదర్శమూర్తి అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు కొనియాడారు.జిల్లాకమిటీ సభ్యులు వి. నరేంద్రకుమార్ అధ్యక్షతన శనివారం 2 వ వర్ధంతి ఆరిలోవ టి. ఐ. సి పాయింట్ వద్ద జరిగింది. ఈ సభలో జగ్గు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కృష్ణ మూర్తి 1984లో ఆరిలోవకాలనీ ఏర్పడిన నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అశేష కృషి చేశారన్నారు. ఆరిలోవ లో కొండవాలు, ముకికివాడ ప్రాంతాల ప్రజలకు ఇళ్ల పట్టాలు, మంచినీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులతో పోట్లాడి పేదలకు అండగా నిలిచారు. విమ్స్ హాస్పటల్ నిర్మాణం చేపట్టాలని, హాస్పటల్లో మెరుగైన ఉచిత వైద్యం అందించాలని సిపిఎం నిర్వహించిన అనేక పోరాటాల్లో భాగస్వాములయ్యారు. పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన భూపోరాటాలలో పాల్గొని నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఈ ప్రాంతానికే పరిమితం కాకుండా సిపిఎం విశాఖ జిల్లా కార్యాలయం అకౌంటెంట్ గా బాధితులు నిర్వహించేవారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు వేసే సందర్భంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహించారు అన్నారు. ఆ సంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారు. ఆయన మరణించిన తర్వాత కూడా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా కళ్ళను దానం చేయడంతో పాటు, ఆయన శరీరాన్ని విద్యార్థుల పరిశోధన కోసం మెడికల్ కాలేజ్ కు అందజేసారన్నారు సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ నేడు కేంద్ర బీజేపీ, రాష్ట్ర టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వాలు ప్రజలపై కరెంట్, గ్యాస్, పెట్రోల్, ఇంటి పన్నులు నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెంచి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. మరోవైపు విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి పునుకుంటోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించే ప్రజలకు అండగా నిలవడమే కృష్ణమూర్తికి ఇచ్చిన నిజమైన నివాలని అన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి మణి, జోన్ కార్యదర్శి వి కృష్ణా రావు, జిల్లా కమిటీ సభ్యులు డి అప్పలరాజు, జోన్ కమిటీ సభ్యులు డి నాగరాజు, పి వెంకటరావు, కె కుమారి, ఎం చంటి, వి అన్నపూర్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## శ్రమదానంతో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్".

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి స్వచ్ఛత కీలకమైన అంశం అన్న భావనతో, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా శనివారం విశేష శ్రమదానం నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నాయకత్వంలో జిల్లా పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల నిలుపు ప్రాంతాలు, రికార్డు గదులు మొదలైనవి శుభ్రపరచడం జరిగిందన్నారు. సిబ్బంది చెత్త తొలగించి, మొక్కల చుట్టూ ఉన్న కలుపును, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "స్వచ్ఛతే ఆరోగ్యానికి నాంది అని ప్రజలలో ఈ భావనను బలపరచడం పోలీసుల సహజమైన సామాజిక బాధ్యత," అని పేర్కొన్నారు. "పోలీసులు కేవలం న్యాయాన్ని కాపాడే వారే కాదు, సమాజ మేలు కోసం ముందుండే నాయకులు కూడా," అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో, కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలని, తమ చుట్టూ వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలో చెత్త నిర్వహణకు ప్రత్యేక డస్ట్ బిన్లను ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటడం వంటి చర్యలపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఏ.ఓ రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మీ, ఎస్.రమేష్, ఎస్సైలు రమణయ్య, సురేష్ బాబు, విశ్వనాథం, గిరి తదితరులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బారువా బీచ్‌ను మినీ గోవాగా తీర్చిదిద్దుతాం

## అంతర్జాతీయ స్థాయి పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం

## కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం/బారువా (సోంపేట), ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేట మండలంలోని బారువా బీచ్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. బీచ్ ఉత్సవం (బీచ్ ఫెస్టివల్) సందర్భంగా ఆలివ్ రిడ్లీ తాబేళ్లను సముద్రంలోకి విడిచిపెట్టే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %–% "బారువా బీచ్‌కు ఉన్న స్వచ్ఛమైన పరిసరాలు, మహేంద్ర తనయ కలిసే ప్రదేశం (బ్యాక్ వాటర్), లైట్ హౌస్, సముద్రంలో మునిగిన ఓడ, చదునుగా విశాలంగా ఉన్న తీరం వంటి సహజ వనరులతో దీనిని మినీ గోవా తరహాలో అభివృద్ధి చేయవచ్చు. సముద్రపు లోతు, తీరప్రాంతం సరళత పర్యాటక క్రీడలకు అనువుగా ఉన్నాయి. స్కూబా డైవింగ్, పారా మోటార్ ఫ్లయింగ్, వాటర్ స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలకు ఇది గొప్ప కేంద్రంగా మారుతుంది. తీరప్రాంత సౌందర్యం, మౌలిక సదుపాయాలపై నిపుణుల పరిశోధనలు జరుగుతున్నాయి. మత్స్యకారులకు తాబేళ్ల పరిరక్షణపై శిక్షణ ఇచ్చి, ప్రకృతి సమతుల్యత కాపాడే విధంగా వారిని భాగస్వాముల్ని చేస్తున్నాం" అని వివరించారుప్రజలు కోరినట్లుగా సముద్రతీర ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. "పర్యాటకాభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. స్కూబా డైవింగ్, లైఫ్ గార్డ్, గైడ్‌లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని చెప్పారు.కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. "పర్యాటక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ సమపాళ్లలో సాగాల్సిన అవసరం ఉంది. బీచ్ ఉత్సవం ద్వారా ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది" అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీచ్ ఉత్సవాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో తీరప్రాంత పరిశుభ్రత, వ్యర్థాల వేరు చేయడం, ఈ–వ్యర్థాల నిర్వహణ, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పర్యటన (ఈకో టూర్) కార్యక్రమానికి ఇది రాష్ట్రస్థాయిలో ప్రారంభ కార్యక్రమంగా నిలుస్తోంది.భారత నౌకాదళానికి చెందిన బలరాం మాట్లాడుతూ %–%



"బారువా సముద్రతీరంలో మునిగిపోయిన 75 మీటర్ల పొడవైన ఓ నౌక చుట్టూ అద్భుతమైన సముద్ర జీవరాశి ఉంది. ఇటువంటి ప్రాంతాలు స్కూబా డైవింగ్ అభిమాని కి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి" అని తెలిపారు. కెప్టెన్ సూర్య మాట్లాడుతూ %–% "బారువా వాతావరణం వాయు, జల క్రీడలకు ఎంతో అనుకూలంగా ఉంది" అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 50 శాతం ఆలివ్ రిడ్లే పిల్లలే తిరిగి సముద్రంలోకి ప్రవేశిస్తాయని, అందుకే జిల్లాలో 16 కేంద్రాల ద్వారా వాటి సంరక్షణకు అటవీ శాఖ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రెండు లక్షల తాబేళ్ల పిల్లల సంరక్షణ లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తాబేళ్ల పరిరక్షణలో జిల్లా దేశంలోనే విశిష్ట గుర్తింపు సాధించిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. తాబేళ్ల పునరుత్పత్తి కేంద్రంగా శ్రీకాకుళం నిలుస్తుందని వెల్లడించారు. ఈ ప్రక్రియలో మత్స్యకారులకు శిక్షణతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు చెప్పారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో వరిమీ కంపోస్టు, వ్యర్థాలను విద్యుత్‌గా మారుస్తున్న ప్రాజెక్టులు, ఆలివ్ రిడ్లీ తాబేళ్లపై పోస్టర్లు, చిత్రలేఖన పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలుగా సింహాద్రి హాసిని (జెడ్పీహెచ్ఎస్ బురగం), రెంటికోట విద్యార్థులు ఎంపికయ్యారు. పర్యావరణంపై అవగాహన పెంచేందుకు విద్యార్థులకు 'జీవవైవిధ్యం' అంశంపై డాక్యుమెంటరీ ప్రదర్శనలు, పర్యటనలు కూడా చేపట్టారు.బారువా బీచ్ ప్రత్యేకతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటేందుకు ప్రత్యేక వెబ్‌సైట్, ప్రచార కార్యక్రమాలు ప్రారంభించినట్టు కలెక్టర్ తెలిపారు. బారువా పేరును బ్రాండ్‌గా మార్చే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ అధికారి కృష్ణమూర్తి, వెంకటేష్, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పర్యాటకులు తదితరులు పాల్గొన్నారు

## అడ్మిషన్లు బాట పట్టిన మండల విద్యాశాఖ.

### - సెలవు రోజుల్లోనూ ఇంటింటి ప్రచారం



నరసన్నపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు ఆధ్వర్యంలోని మండల విద్యాశాఖ బృందం గత కొద్దిరోజులుగా అడ్మిషన్ల బాట పట్టింది. మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ పాఠశాలల పరిధిలోని గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు ఇంటింట ప్రచారంతోపాటు ఉపాధి హామీ పనుల చెంతకు వెళ్లి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని, మీ గ్రామ పాఠశాలకు మీరే సారధులు కావాలని పిలుపునిస్తున్నారు. సెలవు రోజుల్లో కూడా ప్రచారాన్ని నిర్వహిస్తూ పాఠశాలల పూర్వవైభవానికి తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. శనివారం నరసన్నపేట మండలం మడపాం గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించిన నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటి ల బృందం, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అడ్మిషన్ అనుమతి పత్రాలను స్వీకరించారు.

## ఫైర్ క్రాకర్స్ గోడౌన్స్ తనిఖీ...



జలుమూరు ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ :శ్రీ విజయలక్ష్మి ట్రేడర్స్, హరికృష్ణంపేట, జలుమూరు మండలంలో ఫైర్ క్రాకెర్స్ గోడౌన్స్ వార్షిక తనిఖీని మండల తాహసిల్దార్ జె రామారావు,, ఎస్సై అశోక్ బాబు , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. ఆర్. రెడ్డి, రెవెన్యూ ఆర్ ఐ పి. కిరణ్, ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గోడౌన్స్ పరిసరాలను పరిశీలించి సూచనలు సలహాలు అందజేశారు. భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో అ సిబ్బంది, నర్సులతో పాటు అగ్నిమాపక సిబ్బందితో కలిసి అసుపత్రిలో మంటలు వ్యాపిస్తే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, తదితర అంశాలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాధాలు జరిగినప్పుడు దాని నుంచి రోగులకు బయటపడేందుకు అసుపత్రి సిబ్బంది మెలుకవులు తెలుసుకోవాలని స్థానిక అగ్నిమాపక ఆధికారి పీఆర్. రెడ్డి అన్నారు. అలాగే అసుపత్రిలో ఉన్న అన్ని గదులకు వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, ప్రతి వార్డుకు కనీసం రెండేసి అగ్నినిరోదక గ్యాస్ సిలిండర్లును ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె. రమణ, డి. బాలక్రిష్ణ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రాచీన వారసత్వ సంపదలను కాపాడుకుందాం

### - ఇంటాక్ కన్వీనర్, నూక సన్యాసిరావు,
### - అదనపు కన్వీనర్, వావిలపల్లి జగన్నాథ నాయుడు




గార, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:
ప్రాచీన వారసత్వ సంపదలను కాపాడుకుందామని, శ్రీకాకుళం ఇంటాక్ విభాగం కన్వీనర్, నూక సన్యాసిరావు, అదనపు కన్వీనర్, వావిలపల్లి జగన్నాథ నాయుడు శనివారం అన్నారు. శ్రీకాకుళం జిల్లా, గార మండలం, నిజామాబాద్ గ్రామంలో సుమారు 400 ఏళ్ల క్రితం నాటి మెట్ల బావిని శ్రీకాకుళం ఇంటెక్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఇంటాక్ బృందం మాట్లాడుతూ షేర్ మహమ్మద్ ఖాన్ పాలనా కాలంలో గార మండలం, నిజామాబాద్ గ్రామంలో ఒక పెద్ద మెట్ల బావిని మహమ్మద్ ఖాన్ నిర్మించడం జరిగిందని, అప్పట్లో నిర్మించిన భవనం ఈ రోజుకి కూడా నిలిచిఉండటం గొప్పవిషయమన్నారు. ఈ ప్రదేశాన్ని ఒక పర్యాటక కేంద్రంగా మలచడానికి అవకాశం ఉందని, ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం ఇంటాక్ హెరిటేజ్ వాక్ నిర్వహించిందన్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు సందర్శన స్థలానికి విచ్చేసిన గ్రామస్తులతో ఇంటాక్ బృందం మాట్లాడడం జరిగిందని, వారు తెలిపిన వివరాల ప్రకారం గత 25 ఏళ్ల క్రితం వరకు ఈ మెట్ల బావి నీటిని గ్రామస్తులు త్రాగునీరుగా వినియోగించినట్లు తెలిపారన్నారు. ఈ హెరిటేజ్ వాక్ లో సీనియర్ సభ్యులు పొన్నాడ రవికుమార్, కొమ్ము రమణమూర్తి, డాక్టర్.చింతాడ కృష్ణమోహన్, తర్లాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్

శ్రీకాకుళం, ఏప్రిల్, 19, మేజర్ న్యూస్: ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు రాబోయే ఏప్రిల్ 21 వ తేదీ నుండి జిల్లాలో అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోనూ స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్లు జరుపబడును. ఈ స్లాట్ లు ప్రతీరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు బుక్ చేసుకునే వీలు కలదు. కావున జిల్లాలో ప్రజలందరూ రిజిస్ట్రేషన్ ల కొరకు ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని వినియోగించుకోవలసిందిగా జిల్లా రిజిస్ట్రార్, శ్రీమతి ఎ.నాగలక్ష్మి, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ప్రజలకు ఎటువంటి సందేహం ఉన్న తమ పరిధిలో ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. అదేవిధంగా రిజిస్ట్రేషన్లు కు ఒక రోజు ముందుగా ఈ స్లాట్ బుకింగ్ విధానములో స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని తెలియజేశారు.

## జేఈఈ మెయిన్స్ లో పలాస విద్యార్థులు ప్రతిభ.





ప లా స , ఏ ప్రి ల్ 19,మేజర్ న్యూస్.శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ లో పలాస విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పలాస పరిసర ప్రాంత విద్యార్థులు విశాఖ పట్నం నారాయణ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు.జాతీయ స్థాయి ఓపెన్ క్యాటగిరి లో ఎం బలవర్ధన్,బొంగి జయంత్ విజయం సాధించారు.ర్యాంకులు సాధించిన పై ఇరువురు విద్యార్థులకు నారాయణ కళాశాల ఏ హెచ్ ఎం బి నారాయణ అభినందనలు తెలిపారు.

# యూపీ పాఠశాలలపై కొరడా ఝులిపిస్తున్న కూటమి సర్కార్

## 1200 యూపీ పాఠశాలలు మూసివేతకు రంగం సిద్ధం

## ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి

శ్రీకాకుళం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్:

ప్రభుత్వ విద్యారంగాన్ని చక్కదిద్దుతున్నామని ఒకపక్క ప్రకటనలు చేస్తూ ప్రతీ శుక్రవారం మీ అభ్యంతరాలను వినేందుకు మా అధికారులు మీకోసం ఎదురుచూస్తున్నారని పైకి తీయన మాటలు చెబుతూనే లోలోపల పాఠశాలలను కుదించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి అన్నారు. ఆయన నేడు పాఠశాల సమయం ముగిసిన తర్వాత గార మండలం బలరామపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 3156 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా వాటిలో 700 ప్రాథమికోన్నత పాఠశాలలను హైస్కూల్ గా ఉన్నతీకరణ చేసేందుకు అధికారులు నిర్ణయించారని మరో 1200 యూపీ పాఠశాలలను యధావిధిగా ఎస్జీటీలతో కొనసాగిస్తామని ఇంకా మిగిలిన 1256 పాఠశాలలను ప్రైమరీగా డీగ్రేడ్ చేయనున్నామని గురువారం జరిగిన సమావేశంలో వెల్లడించారని ఆయా పాఠశాలల్లో యూపీ తరగతులు బలవంతంగా తొలగిస్తున్నప్పుడు ఆయా పాఠశాలలో విద్యార్థులు పరిస్థితి ఏమిటి? అని వారంతా సమీప ఉన్నత పాఠశాలలలోనే చేరుతారని ఎలా చెప్పగలమని? వారంతా ప్రైవేట్ బాట పట్టడానికి ప్రభుత్వమే అవకాశం కల్పించినట్లు ఉందని అసలు బాలికల డ్రాపౌట్లను తగ్గించేందుకే యూపీలు



ప్రవేశపెట్టారని మరి ఇప్పుడు బాలికలు విద్యకు ప్రాధాన్యత లేదా?ఆయన అధికారులను ప్రశ్నించారు ఒకపక్క ఉన్నత పాఠశాలల నుండి ప్రాథమిక తరగతిలు వెనక్కి తీసుకొస్తూనే మరల హైస్కూల్లో మోడల్ ప్రైమరీ పాఠశాలలు నిర్వహించేలా ప్రయత్నం చేస్తున్నారని ఎంతసేపూ ఎలా చేస్తే పాఠశాల తగ్గుతాయని ఏ విధంగానైతే పోస్టులు మిగులుతాయని ఆలోచన తప్ప నిజంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వీరికి చిత్తశుద్ధి లేదని ఇలా అయితే ముమ్ముందు కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇప్పటికైనా పాఠశాలల మూత వేసే ఆలోచన మానుకోవాలని ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలని హైస్కూల్ తో సంబంధం లేకుండానే వేరుగానే మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఉండేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్ కుమార్,రామకృష్ణ, నీలమణి, విశ్వనాథం, యామిని ప్రియదర్శని మరియు అలుగోలు సత్యనారాయణ పాల్గొన్నారు.

# గౌతు లచ్చన్న కి జిల్లా శ్రీశయన సంఘం ఘనంగా నివాళి.




శ్రీకాకుళం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్:

స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా జిల్లా శ్రీశయన సంఘం నాయకులు డె %ు% నైట్ జంక్షన్ వద్ద గల లచ్చన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీశయన నాయకులు డి పి దేవ్, వంగా మహేష్ దేవ్, గూరు అబ్బు మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్వాతంత్ర సమరయోధుడిగా, బలహీన వర్గాలు, రైతు, కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలను సాగించారన్నారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ డి పి దేవ్ మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాలకై పోరాడి నిలిచిన మహా నాయకుడు లచ్చన్న అని, శ్రీశయన జాతికి, అలాగే జిల్లాకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి లచ్చన్న అని, వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారిక కార్యక్రమాలు గా ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీశయన ఇతర నాయకులు శాంతమూర్తి, మన్మధరావు, కోటేశ్వరరావు, ఇర్రి అచ్చెన్న, సొంగల ఈశ్వరరావు, బాణాల క్రిష్ణ, బంటుపల్లి క్రిష్ణ, సత్యనారాయణ, శనపతి ఆదినారాయణ, చింతనిప్పుల రాజేంద్ర, అలిగి క్రిష్ణారావు, గిరి, రెల్ల గోపి, బంటుపల్లి సత్యనారాయణ, బుర్రి మధు తదితరులు సంయుక్త ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ముక్కుడి పోలమ్మ గుడికి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు.



కొత్తూరు ఏప్రిల్ 19(మేజర్ న్యూస్) కొత్తూరుకు సమీపంలో గల ముక్కుడి పోలమ్మ గుడి దగ్గర ఆలయానికి వచ్చే భక్తులు సౌకర్యార్థం తెలుగుదేశం నేత గోగుల వర ప్రసాదరావు నాయుడు ఏర్పాటు చేసిన శుద్ధిజల ప్లాంట్ ను పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రారంభోత్సవం చేశారు. ప్రసాదరావు తండ్రి మాజీ యంపిపి స్వర్గీయ గోగుల చల్లం నాయుడు జ్ఞాపకార్థం ప్రసాదరావు నాయుడు ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గుడికి వచ్చే భక్తులు శుద్ధి జలం వినియోగించు కోవాలని అన్నారు. ప్లాంట్ ఏర్పాటు చేసిన ప్రసాదరావు నాయుడ్ని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ప్రసాదరావు నాయుడు తో సహా పొగిరి రవికుమార్ , మాజీ జడ్పిటిసి సవర ముఖలింగం, పలువురు గిరిజన నేతలు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం



నరసన్నపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ :

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ప్రతిపక్ష నాయకుడు, సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయమని, నియోజకవర్గ శ్రీశైన సంఘం నాయకులు, టీవీ చంద్రమోహన్ దేవ్ అన్నారు. శనివారం గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా స్థానిక జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలలో లచ్చన్న చిత్రపటానికి శ్రీశైన సంఘం నాయకులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం చంద్రమోహన్ దేవ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో, రాజకీయరంగంలో ఎనలేని సేవలు అందించిన లచ్చన్న ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కల్లుగీత సంఘం, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి, దుబ్బ కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు గౌతు లచ్చన్న పేరు పెట్టాలని, లచ్చన్న జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైన సంఘం నాయకులు, దంత త్రినాధరావు, డొంకాన అసిరి నాయుడు, వంజల రామరాజు, కోల రాము, బతకల గోపి, సరిపల్లి మధు, డొంకాన మణి తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: ప్రతి ఒక్క తల్లిదండ్రులను ఒప్పించి బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో చేర్పించడం ఉపాధ్యాయులుగా మన వంతు కర్తవ్యం అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు, యయుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు అన్నారు. ఆయన కోటబొమ్మాళిలో శనివారం జరిగిన యుటీఎఫ్ ప్రాంతీయ సమావేశంలో పాల్గొని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలన్న గోడ పత్రికలను అవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ పాలకులు విధానాల ఫలితంగా ప్రభుత్వ బడులకు ముప్పు ఏర్పడిందని, ప్రభుత్వ బడిలో చేరే వారి సంఖ్య క్రమేపి తగ్గుతూ ప్రభుత్వ విద్యారంగం నెమ్మదిగా కనుమరుగయ్యే ప్రమాదంలో పడిందని, ప్రస్తుతం ప్రభుత్వ విద్యారంగాన్ని ఉపాధ్యాయులే కాపాడు కోవాలని ప్రభుత్వ విద్యా రంగం ఉంటేనే పేదలకు బలహీనవర్గాలకు చదువు అందుతుంది కాబట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే కృషి మనం చేపట్టాలని ఉపాధ్యాయులకు కోరారు. వస్తున్న తరానికి వాస్తవంగా ఇచ్చే ఆస్తి బడుగు బలహీన వర్గాలకు విద్య అందుబాటులో ఉంచాలని, జిల్లా కార్యదర్శి వాసుదేవరావు అన్నారు.

# నాటు సారా తయారీ కేంద్రాల పై దాడులు



మెలియాపుట్టి. ఏప్రిల్ 19. మేజర్ న్యూస్..

నాటు సారా తయారీ కేంద్రాలపై అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు.శనివారం మెలియాపుట్టి మండలం మర , బాలేరు గిరిజన గ్రామంలో టెక్కలి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్.కే. మీరా సాహెబ్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే సుమారు 1800 లీటర్ల పులిసిన బెల్లం ఊటలు ధ్వంసం చేశారు. నాటు సారా తయారు చేసిన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తామని అలాగే సారా తయారీకి బెల్లం విక్రయిస్తున్న వారిని గుర్తించి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. సారా తయారుచేసిన విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ మీరా సాహెబ్ అన్నారు. ఈ దాడులలో మెలియాపుట్టి ఎస్ఐ రమేష్ బాబు, టెక్కలి, కోటబొమ్మాళి ,పాతపట్నం, శ్రీకాకుళం ప్రొబిషన్ %ు% ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.



పలాస,ఏప్రిల్ 19,మేజర్ న్యూస్.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రెంటి కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి సునీల్ కుమార్ అన్నారు.పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి సునీల్ కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు మన దగ్గర ఉండే అనవసరమైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రభుత్వం కల్పించే మిషన్ లో వేసి ఆ వ్యర్థాలను తొలగించాలని కోరారు.గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ రెడ్యూస్,రీయూజ్,రిసైకిల్ విధానంలో ప్లాస్టిక్ మాదిరిగా ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా ఉపయోగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సద్గుణ రావు సూపర్వైజర్ రిషికేశ్వరరావు యుడిసి సుదర్శన్,సిహెచ్ఓ ఆదమ్మ,సూపర్వైజర్ ఈశ్వరమ్మ, స్టాఫ్ నర్స్ విమలాదేవి, హేమలత,రాజేశ్వరి, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞానజ్యోతిలో ఘనంగా "యూ.కే.జీ" గ్రాడ్యుయేషన్ డే..



నరసన్నపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞానజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు శనివారం ఘనంగా యూకేజీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోరుభద్ర ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పీస అవని ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణ దోహదపడుతుందని, విద్యార్థికి చదువుపై ఆసక్తి పెరిగి తను సాధించాలనే తపన కొనసాగేందుకు ప్రేరణ కలిగిస్తుందని పీస అవని అన్నారు. విద్యార్థులందరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, ఆరోగ్య రక్షణతో చదువుపై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ వెలమల భాస్కరరావు , బోర రామారావు , తర్ర సత్యనారాయణ , పోగోటి లక్ష్మీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు.

జలుమూరు ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ నగరాలు స్వచ్ఛ గ్రామాలు స్వచ్ఛ ఆంధ్రా... స్వచ్ఛభారత్ లో భాగంగా ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ మూడో శనివారం ఇ -వెక్ అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఉపాధి హామీ వేతనదారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ర్యాలీగా వెళ్లి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం లో భాగంగా ఇండ్లు, హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు,టీవీలు, రేడియో, మొబైల్ ఫోన్ లు, వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు,సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు మొదలగు వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, ఎమ్మార్వో జే రామారావు, ఎంపీడీవో కే అప్పలనాయుడు, అడిషనల్ డి ఎం



హెచ్ ఓ తాడేల శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్ ప్రసన్నలక్ష్మి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు మొయ్యి శ్రీనివాసరావు, పి వెంకట్రావు, జలుమూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ తర్ర బలరాం ,సర్పంచులు బగ్గ గోవిందరావు, పంచ రెడ్డి రామచంద్రరావు, దుంగ స్వామి బాబు, సీనియర్ టిడిపి నాయకులు బాల కుమార్, గురువిల్లి ఝాన్సీ రాణి, దా లయ్య ఈ ఓపి యార్ల ఉమామహేశ్వరరావు, ఎంఈఓ బమ్మిడి మాధవరావు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు,ఏ ఓ కే సురేష్ నాయకులు, కూటమి సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛంద్ర...




నరసన్నపేట ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ : నరసన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో "ఈ-వెక్" స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నామని, ఈవారం కార్యక్రమంలో భాగంగాఈ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ ద్వారా ఈ వేస్ట్ వ్యర్థాల నిర్వహణ, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సవాళ్లను పరిష్కరించేందుకు, వ్యర్థాలను పారవేయడం, రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ్ ఆంధ్ర కల సహకారం అవుతుందని ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకులు గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛ్ ఆంధ్ర సాధనకు ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాలని, పర్యావరణ హానికర ప్లాస్టిక్, ఈ వ్యర్థాలను సేకరించి గ్రామపంచాయతీ చెత్త సంపద కేంద్రానికి అందజేయాలని, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి నెల మూడవ శనివారము స్వచ్ఛందంగా పాల్గొని స్వచ్ఛత సేవలో పాల్గోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదనరావు,ఈఓ పి ఆర్ డి, మేజర్ పంచాయతీ ఈఓ పి. ద్రాక్షాయని, మాజీ ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు

**- జిల్లా కలెక్టర్, విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు**

**-న్యాయం జరగకపోతే కోర్ట్ ను ఆశ్రయిస్తాం అంటున్న రైతులు**




సంతబొమ్మాళి, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ : మండలంలో లక్కివలసకు చెందిన శంకరమహేష్ అనే వ్యాపారి టెక్కలి మండలం నాయుడుపేటలో ఇటీవల రొయ్యల చెరువులను కొనుగోలు చేశారు. ఈ రొయ్యల చెరువులకు విద్యుత్ కనెక్షన్ కోసం వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలను కొంతవరకు దౌర్జన్యంగా వేశారు. ఈ విషయం తెలియడంతో నౌపడ, సీతానగరం చెందిన పలువురు రైతులు సదరు వ్యాపారిని అడిగారు. కనీసం చెప్పకుండా మా వ్యవసాయ పొలాల్లో ఏ విధంగా విద్యుత్ స్తంభాలు వేశారని రైతులు విశ్వ గురు శర్మ, వాడరేవు గణపతి, కూర్మనాయకులు, బి. అప్పారావు, చిన్నబాబు తదితరులు సదరు వ్యాపారిని నిలదీశారు. అక్కడికి రెండు రోజులు అయిన తర్వాత వెళ్లి చూడగా విద్యుత్ స్తంభాలకు విద్యుత్ కనెక్షన్ కూడా ఇవ్వడంతో రైతులు షాక్ అయ్యారు. ఇదేంటని సదరు వ్యాపారి శంకరమహేష్ ను రైతులు ప్రశ్నించగా మీకు ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ నాకు ఏమీ కాదు అంటూ సదరు వ్యాపారి బెదిరిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పంట పొలాల్లో విద్యుత్ స్తంభా వేసి హై టెన్షన్ వైర్లు వల్ల ఉప్పు గాలులకు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు నిలదీసిన సదర వ్యాపారి దురుసుగా ప్రవర్తించడంతో రైతులు ఉసురుమంటూ వెనుతిరిగారు. దీంతో శనివారం ఆందోళన చేపట్టి రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్ కు ,విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై న్యాయం జరగకపోతే కోర్టులో పోరాడుతామని రైతులు అంటున్నారు

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



నరవ: స్థానిక విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో ఇంజనీరింగ్ , పాలిటెక్నిక్ విద్యార్థులకు %=జుచీూఖూ కంపెనీల ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో కంపెనీకి వివిధ విభాగాలకు సంబంధించిన ఇంజనీరింగ్ విద్యార్థులు 10 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు 9 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఈ ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులకు వార్షిక వేతనం 3 ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.అదేవిధంగా కంపెనీకి పాలిటెక్నిక్ విద్యార్థులు 14 మంది అర్హత సాధించారు. ఈ ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులకు. వార్షిక వేతనం 2.4 ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ కంపెనీలకు ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ. ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్. డా.జి.వి ప్రదీప్ వర్మ .పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ గారు, అభినందించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలు వర్మ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఎస్.వాసు దేవరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షణ చేస్తూ, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవసరమైన పనులను గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు, మండల ఇంజనీర్ జ్యోతి పాల్గొన్నారు.

## రైతుల అభ్యంతరాల నివృత్తి కోసమే గ్రామ సభ



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ బలసలరేవు బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు భూసేకరణలో రైతులకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయాలని తహసీల్దార్ రాంబాబు తెలిపారు. ఆమదాలవలస మండలం ఇసుకలపేట గ్రామంలో శనివారం రెవిన్యూ గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో నాగావళి నది తీరంలో బ్రిడ్జి కోసం అప్రోచ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, దానికి అవసరమైన భూసేకరణ పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఈ భూ సేకరణకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహాలు, అభ్యంతరాలు ఉన్న ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక తహసిల్దార్ పి. శ్రీనివాసరావు, మండల సర్వే బొడ్డేపల్లి గోవిందరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పప్పల గోవిందరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మట్టవానిపాలెం యువకుడు అనుమానాస్పద మృతి



రావికమతం ఏప్రిల్ 19 మేజర్ న్యూస్: మండలంలో మట్టవానిపాలెం గ్రామానికి చెందిన యువకుడు రాపర్తి శీను 30 అనకాపల్లి మండలం రామాపురం వద్ద అనుమానాస్పదలో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. మట్ట వాని పాలెం నుంచి ప్రతిరోజు అనకాపల్లి వెళ్లి అక్కడ బైక్ మెకానిక్ పనిచేస్తూ రాత్రి ఇంటికి తిరిగి వచ్చేస్తారని బంధువులు తెలిపారు. యధావిధిగా శనివారం పనికి వెళ్లారన్నారు. మరొక గంటలో ఇంటికి తిరిగి వస్తారని ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులకు రామాపురం వద్ద రాత్రి రోడ్డు పక్కన శీను మృతిచెంది ఉన్నారని సమాచారం అందింది. కుటుంబ సభ్యులు, . శ్రీను మృతి వార్త తెలిసిన భార్య అనిత కన్నీరు మున్నూరు అవుతుంది. మూడేళ్ల పాప మానశ్రీ, ఆరు నెలల బాబు గ్రేష్మంత ను ఏ విధంగా పోషించాలని భవిష్యత్తు తలుచుకుని రోధిస్తుంది. ఈమె రోదన గ్రామస్తులను కంటతడి పెట్టిస్తున్నాయి . కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు అనకాపల్లి తరలి వెళ్లారు.. అనకాపల్లి రూరల్ ఎస్సై రవికుమార్ సంఘటనా స్థలం చేరుకొని మృతదేహాన్ని ఎన్టీఆర్ హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.